కరీంనగర్ వార్త

బుధవారం 15, ఫిబ్రవరి 2023 16 పేజీలు

2 లో..



# నేడు కొండగట్టుకు సిఎం కేసీఆర్



**- 100 కోట్లతో ఆలయం అభివృద్ధికి దిశా నిర్దేశం చేయనున్న సిఎం**


**- భక్తుల ఆశలన్ని కేసీఆర్ పైనే..!**

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ 100 కోట్లు మంజూరు చేశారు. ఆలయంలో మాస్టర్ ప్లాన్‌తో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల దిశా నిర్దేశం చేసేందుకు గాను సిఎం కేసీఆర్ నేడు కొండగట్టు రానున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటిసారిగా కేసీఆర్ కొండగట్టుకు రావడంతో సిఎం ఆలయ అభివృద్ధికి దృష్టి సారించడం వలన కొండగట్టు ఆలయం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, ఇక కొండగట్టు దక్షిణాదిలోనే అత్యంత అరుదైన ఆలయంగా వీరాజిల్లబోతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వన్ నేషన్.... వన్ రేషన్

## ఎక్కడున్నా నీ బియ్యం నీకే...

2 లో..



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** దేశంలోని ప్రజలు పలు రాష్ట్రాలకు ఉపాధి బతుకుదెరువు కోసం వలస వెళ్తుంటారు. కార్మికులు అలా వలస వెళ్లినవారు రేషన్ బియ్యం తమ సొంత రాష్ట్రం, ప్రాంతంలోనే తీసుకునే అవకాశం ఉంటుంది. కార్మికులు బియ్యం తీసుకోలేకపోయేవారు వారి కోటా బియ్యం సంబంధిత రేషన్ డీలర్ పక్కదారి పట్టించే అవకాశం లేకపోలేదు.

## కస్తూర్భా పాఠశాలలో 13 విద్యార్థులకు అస్వస్థత

**జగిత్యాల ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలో ధరూర్ క్యాంపులోని కస్తూర్భా పాఠశాలలోని 13 మంది విద్యార్థులు మంగళవారం రాత్రి అస్వస్థతకు గురి అయ్యారు.

2లో..





# నేడు కొండగట్టుకు సిఎం కేసీఆర్





- 100 కోట్లతో ఆలయం అభివృద్ధికి దిశా నిర్ధేశం చేయనున్న సిఎం
- భక్తుల ఆశలన్ని కేసీఆర్ పైనే..!

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ 100 కోట్లు మంజూరు చేయగా ఆలయంలో మాస్టర్ ప్లాన్‌తో చేపట్టాల్సి న అభివృద్ధి పనుల దిశా నిర్ధేశం చేసేందుకు గాను సిఎం కేసీఆర్ నేడు కొండగట్టు రానున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటిసారిగా కేసీఆర్ కొండగట్టుకు రావడంతో సిఎం ఆలయ అభివృద్ధికి దృష్టి సారించడం వలన కొండగట్టు ఆలయం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, ఇక కొండగట్టు దక్షిణాదిలోనే అత్యంత అరుదైన ఆలయంగా వీరాజిల్లబోతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిఎం కేసీఆర్ ఆలయాల పునరుద్ధరణకు ప్రత్యేకించి నిధులు కేటాయిండచం అందులో యాదాద్రి ఆలయాన్ని అపురూపంగా తీర్చిదిద్ధడం నిదర్శనం కాగా, అదే రితీలో కొండగట్టు ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి పరుస్తానని, మహిమాన్విత శక్తి గల అంజన్న ఆలయం కేసీఆర్ ఆధ్వర్యంలోనే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమని భావిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ ఆర్కిటెక్ ఆనంద సాయి కూడా గత రెండు రోజులుగా ఇక్కడే మకం వేసి మాస్టర్ ప్లాన్‌తో చేపట్టబోయే పనులపై రూపకల్పన కసరత్తు కూడా పూర్తి చేశారు. ఆయన పూర్తి నివేదికలు సిఎం దృష్టికి వెళ్ళిన్నప్పటికి కేసీఆర్ కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకుని మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా చేపట్టబోయే పనులపై స్వయానా ఆలయాన్ని పరిశీలించి దిశా నిర్ధేశం చేయనున్నారు. సిఎం రాక సందర్భంగా ఇప్పటికే ఉన్నతాధికారులు, మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్‌పి వచ్చి ఏర్పాట్లను పరిశీలన చేయగా, సిఎం బుధవారం ప్రగతిభవన్ నుండి ఉదయం 9.40 నిమిషాలకు హెలికాప్టర్‌లో బయలుదేరి నాచుపల్లి జెఎన్‌టియు సమీపంలో గల హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడ నుండి ప్రత్యేక బస్ ద్వారా కొండ పైకి చేరుకుని, ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం ఆర్కిటెక్ట్ ఇచ్చిన నమునాల ప్రకారం సిఎం స్వయానా కొండగట్టు కొనేరు, పుష్కరిణి, కొండలరాయుని గుట్ట, సీతమ్మ వారి కన్నీటి ధార, బేతల స్వామి, ఘాట్ రోడ్డు మార్గం, మెట్ల దారి, మాడ వీధులు ఏర్పాటుకై ఆలయ పరిసరాలను ఉన్నతాధికారులతో కలిసి పరిశీలన జరుపుతారు. అనంతరం ముఖ్య అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధికి తీసుకునే చర్యలపై సమీక్షిస్తారు.

**ఆశలన్ని కేసీఆర్ పైనే..** ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో మంది నాయకులు ముడుపులు కట్టి అంజన్న ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు, సిఎంలు అయినప్పటికి ఆలయ అభివృద్ధి పట్ల పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన అనంతరం దేవాలయాల పునరుద్ధరణకు చేపడుతున్న చర్యలో భాగంగా సిఎం అతి ప్రాచీనమైన కొండగట్టు ఆలయం అభివృద్ధికి ఇటీవల జగిత్యాలలో జరిగిన సభలో 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తదనుగుణంగా సిఎం ఈనెల 7న 100 కోట్లు పరిపాలన ఆమోద ఉత్తర్వులు కూడా జారీ చేశారు. దీంతో ఆలయ అభివృద్ధికి కేసీఆర్ కంకణం కట్టుకున్నట్లు భక్తులు భావిస్తున్నారు. కాగా కొండపైన భక్తులు పడుతున్న ఎన్నో అవస్థలను కేసీఆర్ చొరవతోనే సాధ్యమవుతుందని, ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ది కేవలం సిఎం కేసీఆర్‌తోనే సాధ్యమని వారు అంటున్నారు.

**కోట్ల ఆదాయం ఉన్న సౌకర్యాలు సున్నా....** ఏటా 20 కోట్ల పైగా ఆదాయం కలిగిన కొండగట్టు ఆలయంకు వచ్చే భక్తులకు మాత్రం ఏ మాత్రం సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నారు. కనీసం భక్తులకు తాగునీటి వసతి గదులు కూడా లేకపోవడం వల్ల ఇక్కడికి వచ్చే భక్తులు అనేక ఇక్కట్లకు లోనవుతున్నారు. ప్రతి ఏటా చిన్న పెద్ద హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరిగే కొండగట్టుకు సుమారు 5 లక్షల వరకు దీక్ష స్వాములు తరలివస్తుంటారు. ఇక్కడ మాడ వీధులు నిరంతర నీటి సరఫరా ప్రత్యేక వసతి గదులు లేకపోవడం వల్ల వారు పడుతున్న కష్టాలు వర్ణాతీతం, సిఎం ప్రత్యేక దృష్టి సారించి ఆలయం అభివృద్ధికి 100 కోట్లు కేటాయించడం వల్ల తమ సమస్యలు తీరుతాయని భక్తులు ఆశలు పెట్టుకున్నారు.

# ఆధునిక పిట్టలదొర సిఎం కేసీఆర్

- రౌడీల రాజ్యం బిఆర్ఎస్ లక్ష్యం
- బిజెపి రాష్ట్ర నాయకురాలు, సినీ తార జీవిత రాజశేఖర్

**జమ్మికుంట, ప్రభాత వార్త** అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఆధునిక పిట్టలదొర సిఎం కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రౌడీలను చేర్చుకుని తెలంగాణ ప్రజలకు కుచ్చుటోపి పెట్టే విధంగా చేస్తున్నారు. కేసీఆర్ దొర బిఆర్ఎస్ పార్టీని స్థాపించి రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు కూడా టోపి పెట్టి దేశాన్ని మొత్తం దోచి తన కుటుంబానికి తన అనుచర వర్గానికి అందివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకురాలు, సినీ తార జీవిత రాజశేఖర్ తీవ్రంగా దుయ్యబట్టారు. మంగళవారం సాయంత్రం జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని గాంధీ చౌరస్తా వద్ద మండలంలోని మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస – బిజెపి భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఆమె రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో నిధులు, నీళ్ళు, నియమకాల పేరుతో ఉద్యమాన్ని కొనసాగించి తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యమ సమయంలో పేర్కొన్న హామీలన్నిటికి తిలోదకాలు దోచి తన కుటుంబ అభివృద్ధి కోసం వాడుకుంటూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతూ పిట్టల దొరవలె వ్యవహరిస్తున్నారిన ఆమె తీవ్ర విమర్శలు చేశారు.

**నిధులు కేంద్రానివి...... పేరు మాత్రం కేసీఆర్ ది..:** తొమ్మిదెళ్ళ పాలనలో బిజెపి ప్రభుత్వం భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థానంగా ఉండే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ అనునిత్యం కృషి చేస్తా ఉంటే కేసీఆర్ మాత్రం తనకుటుంబం బాగుపడితే రాష్ట్రం మొత్తం బాగుపడినట్లేనని భ్రమలో ఉన్నారని, ఇకనైనా రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని ఆమె సూచించారు. హుజూరాబాద్ నియోజకవర్గానికి ఒక రౌడిని నేతగా ఏర్పాటు చేసి రానున్న ఎన్నికల్లో తన రౌడీయిజం ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ బహిరంగ సభ ద్వారా తెలియజేయడం ఎంత వరకు సమంజసం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కేటీఆర్‌కు, కౌశిక్ రెడ్డికి నర్మగర్భంగా చురకలండించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం కేటాయించే నిధులను తామే చెమటోర్చి ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం వినియోగిస్తున్నట్లు అబద్ధాలు మాట్లాడడం ఎంత వరకు సమంజసమని అని నిజాయితీగా గెలవాలనుకుంటే దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికలలో వేలకోట్లు రూపాయల ఖర్చు చేయాల్సి న అవసరం ఏమొచ్చిందో చెప్పాలని ఆమె సూటీగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పల్లపు రవి, తిరుపతి, శ్రీనివాస్, మడిపల్లి గ్రామ ఎంపిటిసి నేరెళ్ళ వసుంధర, వెంకన్న, మాజీ ఎంపిపి నేరెళ్ళ రాజమల్లు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రామిడి మల్లారెడ్డి, బిజెపి నాయకులు రామిడి సురేందర్ రెడ్డి, పి. రమేష్, ఒగ్గు కుమారస్వామి, ఎగ్గేటి శ్రీధర్, బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






# వన్ నేషన్.... వన్ రేషన్ ఎక్కడున్నా నీ బియ్యం నీకే..

మొదటి పేజీ తరువాయి...



కేంద్ర ప్రభుత్వం వీటిని నివారించేందుకు "వన్ నేషన్ వన్ రేషన్" పథకాన్ని తీసుకొచ్చింది. గత మూడు ఏళ్ల క్రితమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పలు సాంకేతిక కారణాలతో ఆగిపోయింది. జనవరిలో ప్రయోగాత్మకంగా ఫిబ్రవరిలో పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది. రాష్ట్ర పరిధిలో ఏ ప్రాంతంలో ఉన్న వారైనా వారు ఉన్నచోటే బియ్యం తీసుకునే సదుపాయం ఇప్పటికే అమల్లో ఉంది.

**ఇతర రాష్ట్రాల వలస కూలీలకు మేలు...:** రాష్ట్రాల నుంచి పలు పనుల నిమిత్తం జిల్లా నుంచి ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు వలస వెళ్తుంటారు. బీహార్, ఉత్తర ప్రదేశ్, ఝూర్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఏపీ తదితర ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ పట్టణాలకు వలస వస్తుంటారు. భవన నిర్మాణం, మగ్గం పని మరియు పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. అయితే కార్మికులకు రేషన్ కార్డులు ఉన్నప్పటికీ బియ్యం తీసుకోలేక బయట ప్రైవేటు మార్కెట్‌లో అత్యధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ రేషన్‌తో వలస కార్మికుల కష్టాలు తీరనున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు బియ్యం తీసుకోవాలంటే జాతీయ ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. ఈ–పోస్ యంత్రంలో వలసవాదులు ఆధార్ సంఖ్య నమోదు చేయగానే ఎన్.ఎఫ్.సి కార్డు పూర్తి వివరాలు వస్తాయి. వారి వివరాల అధారంగా రేషన్ డీలర్ బియ్యం వారికి అందజేస్తారు.


**ప్రస్తుతం యూనిట్‌కి 5 కిలోల బియ్యం పంపిణీ....** ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో1,74,021 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. ఇందులో 13,493 అంత్యోదయ 35 కేజీ కార్డులు, 210 అన్నపూర్ణ 10 కేజీ కార్డులు ఉన్నాయి. జిల్లాలో ఈ కార్డులకు ఇప్పుడు ప్రస్తుతం వచ్చిన ఆర్డర్ 27 లక్షల 95 వేల 115 కేజీల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఒక్కరికి ఐదు కేజీల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం డిసెంబర్ వరకు బియ్యాన్ని కార్డుదారులకు ఉచితంగా అందిస్తుంది.

**ఇతర రాష్ట్రాల వలస కార్మికలు సద్వినియోగం చేసుకోవాలి...** ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్...వన్ రేషన్ పథకంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్.ఎఫ్.సి కార్డు కలిగి ఉన్న ప్రజలు జిల్లాలో ఏ రేషన్ దుకాణంలోనైనా బియ్యం తీసుకోవచ్చు. గత నెలలో జిల్లాలో మొత్తం ఏడు మంది ఇతర రాష్ట్రా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశాం. ఈ అవకాశాన్ని వలస కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు.

# కస్తూర్భా పాఠశాలలో 13 విద్యార్థులకు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థులు స్రవంతి పల్లవి సంజన, మమత, ప్రియ, శైలజ, వసంత, సమీరా, సాహితి, మధుమిత, అంజలి, సంజన, లక్ష్మీప్రసన్న అను విద్యార్థులు సాయంత్రం ఇడ్లీ అల్పహారంగా తీసుకున్న వెంటనే విద్యార్థులు వాంతులు, విరోచనాలు కావడంతో జగిత్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విద్యార్థులను పరామర్శించిచ వారి ఆరోగ్య పరిస్థితిని వైదులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# మండలస్థాయి భౌతికశాస్త్ర ప్రతిభా పోటీ పరీక్షలకు స్పందన

## -ప్రారంభించిన ఎంఇఒ అంబటి వేణుకుమార్



చొప్పదండి ప్రభాతవార్త:

మండల బౌతిక శాస్త్ర టీచర్స్ ఫోరమ్ అద్వర్యంలో నిర్వహించిన చొప్పదండి మండల స్థాయి బౌతిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలకు విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఈ పోటీ పరీక్షలను మండల విద్యాదికారి అంబటి వేణుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బౌతిక నిష్నాతులైన బావిబారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ పోటీ పరీక్షలను బౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కంకాణాల రాంరెడ్డి, కర్ర వెంకట్రామిరెడ్డి, యామ తిరుపతి నిర్వహించగా పర్యవేక్షకులుగా బల్మూరి హరిత, పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన పోటీ పరీక్షల విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణహజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవలక్ష్మి, జలపతి, నాగభూషణం, పి.డి. క్రిష్ణ, చేపూరి గోపాల్, సిఆర్‌పిలు అశోక్, శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎలిగేటి సవిత, ద్వితీయబహుమతి ఆర్నకొండ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఎస్. సంజయ్‌కుమార్, తృతీయ బహుమతి రుక్మాపూర్‌లోని మోడల్ స్కూల్‌కు చెందిన ఎ. చరణ్, నాల్గవ బహుమతి చొప్పదండిలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ. సంతోష్‌కైవసం చేసుకున్నారు.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పని చేయాలి

## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో, రామగుండంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. 8వ రోజు మంగళవారం 13, 35వ డివిజన్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నుంచి ఎండి.గఫూర్, బిఆర్ఎస్ నుంచి వేల్పుల రాజు, వివిధ పార్టీల నుంచి డాక్టర్ రాజేశంతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్లు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. రామగుండంలో అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ప్రజలను ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, చుక్కల శ్రీనివాస్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, నజీమొద్దిన్, కుంట సది, వజీదా పర్వీన్, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, కోట రాజయ్య, నాంపల్లి ఉపేందర్ తదితరులున్నారు.

# రక్షణపై ఓసిపి 3 అధికారులతో జిఎం సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రక్షణపై ఓసిపి 3 అధికారులతో జిఎం ఎ.మనోహర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఓసిపి 3లో జరిగిన ప్రమాదాలు, అందుకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గత నెల 27న ఆల్‌పార్టీ సమీక్షలో వివిధ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు, సలహాలు, సూచనలు తదితర విషయాలపై కూలకషంగా చర్చించారు. ప్రమాదాల నివారణకు డిడిఎంఎస్ అధికారులు సూచించిన రక్షణ ప్రమాణాలను పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఎస్ఇసి హెచ్‌పి సదానందం, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, ఓసిపి 3 రక్షణాధికారి భారత్ కుమార్, ఓసిపి 3 మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లింపుపై అధికారులతో నాయకుల చర్చలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

విద్యుత్ షాక్‌తో మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు ఆయిళ్ల సందీప్ కుటుంబానికి పరిహారం చెల్లింపుపై మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సుదీర్ఘంగా చర్చలు నిర్వహించి, ఒప్పందం కుదిర్చారు. నగర పాలక సంస్థ నుంచి 5లక్షలు, విద్యుత్ శాఖ నుంచి 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు, అలాగే ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, మృతుని కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళిత బంధు పథకం వర్తింపజేసేందుకు చర్చల్లో ఒప్పందం కుదిరింది. ఈ చర్చల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి భిషేక్ రావు, నాయకులు వై.యాకయ్య, నడిపల్లి మురళీధర్ రావు, తోకల రమేష్, కన్నూరి ధర్మేందర్, కొట్టెపల్లి దుర్గాప్రసాద్, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కనూ ్నరి సతీష్ కుమార్, కంది చంద్రయ్య, మంద రవి, కనుకుంట్ల సమ్మయ్య, ట్రాన్స్‌కో, మున్సిపల్ అధికారులున్నారు.

# ఉచిత మోటార్ డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా భిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమెడేషన్ మేషర్స్ కింద మంగళవారం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఉచిత మోటార్ డ్రైవింగ్ శిక్షణను జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికల్‌పేట, వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కెకెనగర్‌కు చెందిన నిరుద్యోగ యువతకు ఉచిత మోటార్ డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత వారి ఉపాధి పొందిన కాళ్లపై వారు నిలబడాలని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, పెంచికల్‌పేట సర్పంచ్ కొండ వెంకటేష్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, వెంకట్రావ్‌పల్లి గ్రామ స్పెషల్ అధికారి భాస్కర్, పెంచికల్‌పేట, కెకెనగర్‌లకు చెందిన నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన ఉప సర్పంచ్‌లు

వీణవంక, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ గత మూడు రోజుల క్రితం వీణవంక మండల వాసి, యువ నేత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ప్రభుత్వం నియమించడంతో మంగళవారం వీణవంక మండలం నుండి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్ళి ఎమ్మెల్సీ నివాసంలో ఆయనను అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వోట్ల దేవయ్య, చొప్పరి తిరుపతితో పాటు తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



# కొండగట్టు బస్సు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



కొండగట్టు బస్సు ప్రమాదంలో గాయపడి చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరుఫున ముఖ్యమంత్రి కెసిఆర్ 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అద్యక్షులు నాగిశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 సెప్టెంబర్‌లో బస్ ప్రమాద బాదితులకు ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక సహాయం అందకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ప్రమాదంలో 65 మంది చనిపోగా చాలామంది ప్రజలు కాళ్లు చేతులు విరిగి ఆంగవైకల్యం పొందారని మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవాలంటే వారికి ఆర్థిక స్తోమత లేక ఇప్పటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొండగట్టు అభివృద్ధి పనుల పర్యవేక్షణకు వస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికైనా బస్సు ప్రమాద బాదితులను పరామర్శించి వారికి అన్ని విధాల న్యాయం జరిగేలా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొరువ తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ నాయకుడు కరీంనగర్ మాజీ ఎంపిపి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రికిరాసిని బహిరంగ లేఖలో లేవనెత్తిన అంశాలపై స్పందించి వాటిని నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో నియోజక వర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో కలిసి బారీ ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అద్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌సుందర్ రెడ్డి, రేణికుంట బాపిరాజు, పిండి శ్రీనివాస్‌రెడ్డి, కొత్త అజయ్, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు అసిఫ్ రవీందర్, నేరేళ్ల మల్లేశం, మహేష్, గాదె మహేష్, బీనవేణి రవీందర్, సుధాకర్, సాయి ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

# వాగులో హరిత బయో కంపెనీ ఉద్యోగి గల్లంతు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని పర్లపల్లి గ్రామంలోని హరిత బయో కంపెనీలో పనిచేస్తున్న కాట శ్రీనివాస్ (40) మంగళవారం మానేరు వాగులో గల్లంతయ్యాడు. విధుల్లో భాగంగా కొత్తపల్లి సమీపంలోని మానేరులో ఉన్న కంపెనీ బావి మోటర్ మరమ్మత్తు కోసం వెళ్ళాడు. ప్రమాదవశాత్తు వాగులో గల్లంతయ్యాడు. తోటి కార్మికులతో యాజమాన్యం తప్పుడు స్టేట్‌మెంట్ ఇప్పించి చేతులు దులుపుకోవాలని ప్రయత్నం చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ఆరోపించారు. శ్రీనివాస్ గల్లంతుపై సమగ్ర దర్యాప్తు చేయాలని బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా కంపెనీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ రక్షణ చర్యలు కల్పించకపోవడంతోనే శ్రీనివాస్ గల్లంతయ్యడని పేర్కొన్నారు. 2012లోను రక్షణ చర్యలు కోసం గ్రామస్థులు కంపెనీపై దాడి చేశారని గుర్తు చేశారు. తర్వాత యాజమాన్యం తాత్కాలిక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికి కంపెనీ నుంచి దుర్వాసన, మురికి నీరు ప్రవహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడకుండా కంపెనీ వెంటనే రక్షణ చర్యలు చేపట్టి కాట శ్రీనివాస్ కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని అన్నారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులందరికి ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సమగ్రమైన ఆరోగ్య వసతి సౌకర్యాలు, ఆ కంపెనీ ఆవరణలోనే ఒక డిస్పెన్సర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్‌లో వివరాలు పరిశీలించాలి-జీయం టివిరావు

## సియంపిఎఫ్ సమన్వయ కమీటి సమావేశం

*రామగిరి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఏలోని ఉద్యోగుల పర్సనల్‌ఫైల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి అందులో నమోదైన వివరాలు తప్పులుంటే సరిచేయాలని జీయం తన్నీరు వెంకటేశ్వర రావు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం ఆర్జీ3 జీయం టివిరావు, సంబంధిత సంక్షేమాధికారులతో పాటు కార్మిక సంఘాల నాయకులతో పాటు సియంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి సీయంపిఎఫ్ సమన్వయ కమీటి సమావేశంను నిర్వహించారు. ఈసందర్బంగా కొత్త నామినేషన్ ఫారంలను అందురు పూర్తిగా నింపి తమకు పంపాలన్నారు. అదే విధంగా కాంట్రాక్టర్ వద్ద ఉద్యోగులకు 7శాతం సియంపిఎఫ్ రికవరి చేసి సియంపిఎఫ్‌కి జమచుయాలన్నారు. అలాగే ఉద్యోగులు బేంక్ ఎకౌంట్లను ఫార్మర్ ఆర్ సర్వేవర్‌గా మార్చుకొన్న క్రమంలో అవసరమైనప్పుడు మాజీ ఉద్యోగులకు, విడోలకు, పెన్షన్ వెంటనే సెటిల్‌కు అవకాశం ఉంటుంద న్నారు. ఈవిష యాన్ని యూని యన్‌న నాయకులు గుర్తించి కార్మి కు లందరీకి వివరించా లన్నారు. అదే విధంగా జీయం మాట్లాడుతూ ఉద్యోగుల పర్స నల్‌ఫైల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి అందులో నమోదైన వివరాలు తప్పులుంటే సరి చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీయం తన్నీరు వెంకటేశ్వర రావు అన్నారు. ఈకార్యక్రమంలో టీబీజీకెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఆర్జీ3,ఏపిఏల ఎస్ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, బైద్య, తదితర అధికారులున్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే ప్రతిభా పరీక్ష

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్

*చొప్పదండి ప్రభాతవార్త:*



భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి మండల కమిటి ఆద్వర్యంలోరుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసే విధంగా పదవతరగతి ప్రతిభా పరీక్షను నిర్వహిస్తున్నామని దీనికి జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో నిర్వహించడం విద్యార్థులను ఉన్న స్థాయిలో చూడడమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పనిచేస్తుందని ఆయన అన్నారు. పదవ తరగతి విద్యార్థులు త్వరలో జరుగబోతున్న పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థుల కొరకు టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామని దీనిని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకుంటున్నారని విద్యార్థి సంఘం పోరాటాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పరీక్షలను సైతం నిర్వహిస్తూ వారి ఎదుగుదలకు ఉందని వారిలో మనోధైర్యాన్ని నింపడానికి అనేక సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు ఉన్నత శిఖరాలకు అవరోహించాలని ఆయన అన్నారు. పరీక్ష రాస్తున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడు కుటుంబానికి బియ్యం వితరణ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన శనిగరపురాయి మల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.నిరుపేద కుటుంబం కావడంతో కెసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను తన సహచర్ల ద్వారా సమాచారం తెలుసుకొని వృత్తిని కుటుంబానికి 50 కిలోల బియ్యన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, కెసిఆర్ సేవాదళం యూత్ ప్రధాన కార్యదర్శి బొడ్డుల సాయినాథ్,జూలపల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్,అమరగుని శ్రీనివాస్,ఎర్రోళ్ల రాములు, కనకయ్య, స్వామి,ఓదాలు,రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మార్యద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ఎంపిపి

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఇటీవల తెలంగాణ రాష్ట్ర సర్వీసుల నుండి ఐఎఎస్ హోదాను పొందిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చెక్క ప్రియంక కర్ణన్ ను మండల ప్రజా పరిషత్ చొప్పదండి అధ్యక్షులు చిలుక రవీందర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుక రవీందర్ మాట్లాడుతూ ఐఏఎస్ హోదాలతో పాటు రాష్టస్థాయిలో ఎన్నో అత్యుత్తమ పదవులను భవిష్యత్తులో అదిరోహించాలని మండల ప్రజా పరిషత్ తరుఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 11వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ బాలె లతశంకర్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని 11వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించిన కౌన్సిలర్ బాలె లతశంకర్.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు.ఇట్టి కార్యక్రమానికి వార్డు బియారేస్ వార్డు అధ్యక్షులు దొనకొండ కృష్ణ,యూత్ అధ్యక్షులు క్రాంతి,మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్లా,నాయకులు బాలె శంకర్,రౌట్ల రాజేష్,జాకీర్ అసద్,బొల్లె గంగాధర్,నక్క లక్ష్మణ్,డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీపీ స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందని కంటితో బాధపడుతున్న ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. మంగళవారం లాలపల్లె గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. లాలపల్లి గ్రామంలో 137 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 34 మందికి రీడింగ్ అద్దాలను అందజేసినట్లు ఎలిగేడు వైద్యాధికారి నిస్సి కృష్టినా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,సర్పంచి సింగిరెడ్డి,ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,క్యాంపు వైద్యాధికారి డాక్టర్ స్వప్నలతో పాటు ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.




## లద్నాపూర్‌లో కంటివెలుగు శిబిరంను ప్రారంభించిన ఎంపిపి

*రామగిరి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త*



మండలంలోపి ఆదివారంపేట్ గ్రామంలోని గ్రామా పంచాయితీ కార్యలయంలో కంటి వెలుగు శిబిరంను సర్పంచ్ మైదం కుమార్‌తో కలిసి ఎంపిపి ఆరేల్లి దేవక్క మంగళవారం ప్రారంభించారు. వివరాల్లోకి వేళ్ళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శిబిరంను బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ మైదం కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఎంపిపి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రజలందరూ తమ గ్రామంలోని పంచాయితీ కార్యక్రమంలో నిర్వహించే ఈశిబిరంలో కంటికి సంబంధించిన పరీక్షలను చేయించుకొని వైద్యుల సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ కాటం భాస్కర్, ఎంపిటీసీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుతేనే బంగారు భవిష్యత్

### డీఈఓ జనార్ధన్‌రావు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ముందుంటుందని విద్యాధికారి జనార్ధన్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బీసీ సమీకృత బాలుర వసతి గృహంలో కరీంనగర్ జిల్లాలోని బీసీ వసతి గృహ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల్లో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా తమ లక్ష్యసాధనకు మార్గదర్శకులైన తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడంతో పాటు అందుకు అనుగుణంగా శ్రమించాలన్నారు. పదో తరగతి ప్రతీ విద్యార్థి జీవితంలో తొలిమెట్టుగా గుర్తించుకుని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఉత్సహంగా పరీక్షలు రాసి పదికి పది జీపీఏ సాధించి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజమనోహర్‌రావు, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు రాజ్‌మహ్మద్, అంజయ్య, ఇంతియాజ్‌అలీ, మోటివేటర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

మండలంలోని పందిళ్ళ గ్రామంలో ఇటీవల రేవల్లి మొండయ్య మృతి చెందారు. మృతుడు రేవల్లి మొండయ్య ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా తీసుకోవడం జరిగింది. ఆకాల మరణం కారణంగా భీమా మొత్తం 2 లక్షల రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ కొట్టె శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగరాజు,పందిల్ల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వెలిశాల శ్రీనివాస్,పోస్టమెన్ ముత్తయ్య,గ్రామ ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్‌గౌడ్, పందిళ్ళ గ్రామ యూత్ అధ్యక్షుడు దర్ముల రవి,డాక్టర్ సతీష్,ఎండి లాల్మియా, కొత్తూరి రాజు,రామ్మూర్తి,సదానందం, పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నేషనల్ లెవెల్‌లో మెడల్స్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణా నగర్‌లో గల శ్రీ చైతన్య స్కూల్‌లో నేషనల్ లెవెల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలలో గెలుపొందిన 9వ తరగతి విద్యార్థులను వంగపల్లి బాను తేజ,బట్టు వేద వంన్షిక, పెద్ది దీక్షిత,ఏడవ తరగతి సమీర్‌లను సన్మానించి అభినందనలు తెలియజేశారు. నేషనల్ లెవెల్‌లో 8 లక్షల మంది రాసిన ఎమ్మెస్ లటీపి-40లో పదో తరగతి విద్యార్థి ఆఫామ్ ఉద్దీన్ ఐఐటీ,జెఈఈ,నీట్‌లకు అర్హత సాధించినందుకు గర్వకారణంగా ఉందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలుస్తారని, విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అన్ని రంగాలలో ముందు ఉండడం వల్లనే శ్రీ చైతన్య పేరు తారస్థాయికి చేరిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వంశీకృష్ణ,సి బ్యాచ్ ఇంచార్జీ గంగాధర్, విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

### ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గిరిజనుల గురువు,ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి-15న ఉన్నందున,రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తున్నందున ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ విగ్రహాలను తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించి స్థాపించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం పంపినట్లు జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నునావత్ రాజు,నీలేటి ఎల్లయ్యలు తెలిపారు.

## జగిత్యాల జిల్లాలో ముగ్గురు సీఐల బదిలీ

### జగిత్యాల రూరల్ సీఐగా ఆరిఫ్ అలీఖాన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మల్టీజోన్ పరిధిలో పనిచేస్తున్న 17 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ ఐజీపి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో జగిత్యాల జిల్లాలో ముగ్గురు సిఐలు బదిలీ అయ్యారు. జగిత్యాల రూరల్ సిఐ కృష్ణ కుమార్‌ను ఐజీ ఆఫీస్‌కు బదిలీ కాగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కారేపల్లిలో పనిచేస్తున్న సిఐ ఆరిఫ్ అలీఖాన్‌ను జగిత్యాల రూరల్‌ను బదిలీ అయ్యారు.కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజును జగిత్యాల డిఎస్‌బికి బదిలీ కాగా ఆయన స్థానంలో బైంసా టౌన్ సిఐగా పనిచేస్తున్న ప్రవీణ్‌ను కోరుట్లలో నియమించారు.అలాగే జగిత్యాల ఎస్బీలో ఉన్న శ్రీనివాస్‌ను ఐజీ ఆఫీస్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలుబడ్డాయి.

## భూక్య గురుబాబుకు అభినందనల వెల్లువ

ముస్తాబాద్, ప్రభాతవార్త :

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగాను, ముస్తాబాద్ మండలంలోని గోపాల్‌పల్లె జగదాంబ తండా సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భూక్య గురుబాబును ముస్తాబాద్‌లో పలువురు నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురుబాబు తన ఎన్నికకు జిల్లాలో సహకరించిన వారికి జగదాంబ తండా సంఘం సభ్యులకు, అభినందనలు తెలిపిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# మైనార్టీలకు ఇచ్చిన హామీలను మరిచిన సిఎం కెసిఆర్

### జిల్లాలోని మసీదుల అభివృద్ధికి నిధులను విడుదల చేయాలి

### జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ మైనార్టీలకు ఇచ్చిన హామీలను మరిచారని,జిల్లాలోని మసీదుల అభివృద్ధికి నిధులను విడుదల చేయాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రూబీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం జిల్లాకు వస్తున్న సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలుకుతున్నామని,దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే అత్యధిక బడ్జెట్ కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు కాకుండా రూ.200 కోట్లు కేటాయించాలన్నారు.గత లోక్‌సభ ఎన్నికల కంటే ముందు జిల్లాలోని 42 మసీదుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్లు జారీ చేశారని,ఎన్నికల అనంతరం ఆ ప్రొసిడింగ్ల గురించి మాట్లాడడం లేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు స్వయం ఉపాధి పొందడానికి రుణాలను అందించేవారని,మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేస్తామని ప్రకటించి 5 నెలలు గడుస్తున్న రుణాల మంజూరు కార్యరూపం దాల్చలేదన్నారు.జిల్లాలో స్వయం ఉపాధి రుణాల కోసం 3842 దరఖాస్తులు వచ్చాయని,జిల్లా మొత్తంలో 15 వరకు యూనిట్లు మాత్రం ఉన్నాయని,ఈ విషయమై సిఎం కెసిఆర్ స్పందించి,ప్రతి నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటా యించా లన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో 51 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని, అంతవరకు వివిలను నియమించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. కనీసం తెలంగాణ బడ్జెట్లో 12 శాతం నిధులను మైనార్టీలకు కేటాయించా లన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ ఘర్ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని,గ్రంథాలయాన్ని పునః ప్రారంభించా లన్నారు.ఈ సమావేశంలో పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముకస్సర్ అలీ నేహాల్, ఉపాధ్యాక్షులు మహమ్మద్ తాజోద్దిన్, మాజీ కౌన్సిలర్లు మునీరొద్దిన్ మున్నా,సాజిద్ పట్వారి, హబీబ్,అజహార్,జుబైర్ మాలిక్,అత్తా ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఈ శ్రమ్ కార్డులు పొందాలి

### లేబర్ కమిషనర్ రాజేశ్వరమ్మ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కార్మికులు తప్పనిసరిగా ఈ శ్రమ్ కార్డులు పొందాలని లేబర్ కమిషనర్ రాజేశ్వరమ్మ అన్నారు. జగిత్యాల సమీకృత కార్యాల యాల భవన సముదాయంలో లేబర్ కార్యాలయంలో మంగళ వారం ఆమె మాట్లాడుతూ పిఎఫ్,ఈఎస్ఐ కలిగి ఉన్నవాళ్లు మినహాయించి ప్రతి కార్మికుడు ఈ శ్రమ్ కార్డులు పొందడానికి అర్హులే అని అన్నారు.ఈ కార్డు పొందిన వారికి 5 సంవత్సరాలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు.ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలిగిన వారికి పరిహారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేస్తామన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 24 వేల 63 మంది కార్మికులు ఈ శ్రమ్ కార్డులు పొందారని,అర్హులైన కార్మికులు ఇంకా ఎవరైనా ఉంటే వివరాల కోసం జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం

### చేసిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం సిఎం కెసిఆర్,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గొల్లపల్లి మండలంలో గురుకుల పాఠశాలను అప్‌గ్రేడ్ చెయ్యడంతో పాటు,నూతన బిల్డింగ్ నిర్మాణానికై రూ.17 కోట్లు,7 ఎకరాల స్థలం కేటాయించడం పట్ల మండల బిఆర్ఎస్ నాయకులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటుపల్లి తిరుపతి,ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,జిల్లా గ్రంథాలయ సభ్యుడు మారంపెల్లి బాబు,ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, సర్పంచులు, ఎంపిటిసిలు పడాల జలేంధర్, పట్టణ అధ్యక్షులు నారాయణరెడ్డి, నర్సాపురం రవీంధర్, జేరిపోతుల నరేష్,జనప వెంకటేష్, రాజరత్నం, కొండల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సతల్ల లక్ష్మణ్,చెవులమద్ది శ్రీను, చెవుల మద్ది విక్రమ్,బాపునాథ మహిపాల్,జనప శ్రీను,సంతు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు విద్యార్థుల నివాళులు

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట అక్షర హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బుధవారం పుల్వామా అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. దేశరక్షణలో సైనికులు వారి త్యాగాల పాత్రగురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ గోపాల్‌రావుపేటబస్టాండ్ వరకు ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నిత్యజనగణమన టీం సభ్యులు పాల్గోన్నారు.

## యూత్ కాంగ్రెస్ కమిటీల నియామకం

రామడుగు ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు మన్నె సహృదయ్ ఆద్వర్యంలో యూత్ జోడో బూత్ కార్యక్రమంను మంగళవారం మండల కేంద్రంలోని వైశ్యభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి నియోజక వర్గ యూత్ జోడో సహాయ ఇంచార్జీ శ్యామ్ సుందర్‌రెడ్డి, చొప్పదండి నియోజక వర్గఅద్యక్షులుముత్యం శంకర్ ముఖ్య అథితులుగా హజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చెపట్టినహాత్‌సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం యూత్ కాంగ్రెస్ అన్ని గ్రామాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈ నెల 16న సమన్వయ సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుండి మార్చి 15 వరకు నిర్వహిస్తుండగా, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల కోసం సమన్వయ సమావేశాన్ని ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఓల్డ్ టిటిడి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా సమక్షంలో సమావేశం జరుగుతుందని, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల కోసం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని ప్రకటనలో ఈవో పేర్కొన్నారు.

మెటుపల్లి వార్త

# తల్లిదండ్రులు దేవుళ్లకన్న గొప్పవారు

**-ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

**-వేదపాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల పూజోత్సవ వేడుకలు**

మానకొండూర్, ప్రభాతవార్త :

మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు దేవుళ్లకన్న గొప్పవారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మాన కొండూర్ మండల కేంద్రంలోని వేదపాఠశాలలో తల్లిదండ్రుల పూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతికసారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడాచైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు వేదపాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్



ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ దేవుళ్లను పూజిస్తే ఆ దేవుళ్లు మనకు వరం ఇస్తారో లేదో తెలియదు కానీ జన్మనిచ్చిన తల్లిదండ్రులు పిల్లలు గొప్పవారు కావాలని దీవిస్తారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను గొప్పగా చూసుకుంటూ వారికి సేవలు అందించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించే విధంగా క్రమశిక్షణను ఉపాధ్యాయులు నేర్పించాలని తెలిపారు. తల్లిదండ్రుల పూజోత్సవ దినోత్సవ కార్యక్రమానికి మొట్టమొదటిసారిగా వేద పాఠశాలలో నిర్వహించడం పట్ల ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్పవారిగా ఎదగాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, జీవి రామకృష్ణారావుకు పాఠశాల ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ముంజంపల్లి సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లి శంకర్, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం సీపీని మర్యాదపూర్వకంగా కలసిన జడ్పీ చైర్మన్

మంథని - ప్రభాతవార్త



రామగుండం పోలీసు కమీషనర్‌గా భాద్యతలు స్వీకరించిన రెమా రాజేశ్వరిని మంగళ వారం పెద్దపల్లి జిల్లా పరిషత్తు చైర్మన్ పుట్ట మధు మర్యాద పూర్వకంగా కమీషనర్ కార్యా లయంలో కలిసారు. ఈ సందర్బంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కమాన్‌పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి రాజలింగు ఉన్నారు.

## కార్యకర్తకు అండగా నిలిచిన బిఆర్ఎస్

**ఇన్సురెన్స్ చెక్కుల పంపిణీ**

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో కాసు శంకరయ్య అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించగా అతను బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిఉండటంతో ఇన్సురెన్స్ రూ.2లక్షల చెక్కును పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అందించారు. మంగళవారం జడ్పీచైర్మన్ పుట్ట మదు ఆదేశాల మేరకు బిట్టుపల్లి గ్రామానికి చెందిన కాసు శంకరయ్య బార్య కాసు మదునమ్మకు ఈ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్ పోగుల సదానందం, ఎంపిటిసి తొంబురపు సుజాత తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు మంతెన సదయ్య, కాసు ధర్మారాజ్, ఎదండ్ల సతీష్, పోగుల మల్లయ్య, కాసు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## తొలి పొద్దున్నే ఎమ్మెల్యే రసమయి పర్యటన

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం రంగపేట, కెళ్ళేడు, మద్దికుంట, పోచంపల్లి, లలితాపూర్, మానకొండూర్ గ్రామాలలో మంగళవారం రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు తొలిపొద్దున్నే పల్లెల్లో విస్తృతంగా పర్యటిస్తూ లబ్ధిదారుల ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పల్లెల్లోనే సమస్యలను ప్రజలను నేరుగా ఎమ్మెల్యే తెలుసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్, పద్మజగన్, మాతంగి పుల్లయ్య, గోపు పావనిశ్రీనివాస్‌రెడ్డి, గోపీ ఈశ్వర్‌రెడ్డి, రుద్రారం శ్రీనివాస్, ఉపర్పంచ్ నెల్లి మురళి, టీఆర్ఎస్ నాయకుడు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'హెల్త్‌మేళా'

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో 'హెల్త్‌మేళా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు సైకిల్ తొక్కడము, శారీరక ఆరోగ్యాలకు సంబంధించిన విషయాలను బోధించడమే కాకుండా ఉదయం నిద్రలేవడం స్నానం చేయడం పోషకాహారాన్ని తీసుకోవడం వంటి వాటిపై విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో హుజురాబాద్ డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్, జిల్లా హెల్త్ ఎడ్యుకోటర్ పంజాల ప్రతాప్, ఆప్తాలని ఆఫీసర్ జలంధర్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలపై కొరడా

**-- ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు తక్షణమే పన్నులు చెల్లిం చాలని, లేని పక్షంలో తనిఖీలలో పట్టు బడితే భారీ జరిమానా విధించడంతో పాటు వాహానాన్ని సీజ్ చేస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈనెల 15 నుండి పన్నులు చెల్లించని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిటిసి చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... ఈ వార్షికాంతానికి ప్రభుత్వం నిర్ధేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూమి లేని హుజురాబాద్ కార్యాలయానికి త్వరలో కలెక్టర్‌ను సంప్రదించి భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఎంవిఐలు నాగ లక్ష్మి, సిరాజుర్ రహ్మాన్, మసూద్ అలీ, డిబిఏలు కరుణాకర్, దినేష్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఇల్లందకుంట శివాలయం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాల యానమునకు ఉప ఆలయమైన శ్రీ శివాలయంలో ఉదయం 5 నుండి 11 గంటల వరకు శ్రీ స్వామివారికి అర్చనలు, అభిషేకములు, అష్టోత్త రములు నిర్వ హించబడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. అనంతరం 11 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమహోత్సవము నిర్వహించబడునని కావున ఇట్టి కళ్యాణమహోత్సవములో పాల్గొను దంపతులు రూ.1100 చెల్లించి రశీదు పొందగలరని కోరుచున్నారు. తిరిగి సాయంత్రము 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు శ్రీ స్వామివారికి అర్చనలు, అభిషేకములు నిర్వహించబడుతాయని, రాత్రి 12 గంటల తరువాత లింగోత్సవ సమయమున శ్రీ స్వామివారికి ఏకబిలోఅర్చన నిర్వహించబడుతుందన్నారు. కావున భక్తులు ఈనెల 18న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలకు జ్యోతిష్మతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




రాష్ట్ర స్థాయి పోటీలు కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 9,10 తేదిల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతి విద్యార్థులు సింధు, శ్రావ్యలు టెబుల్ టెన్నిస్ డబుల్స్ నందు ప్రథమ బహుమతి సాధించి హైదరాబాద్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాలలో మార్చి 10,11 తేదిలలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలకు అర్హత సాధించారని, బాలుర చదరంగంలో అభిరామ్ ద్వితీయ స్థానంలో, బాలికల టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో శ్రావ్య ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జువ్వాడీ సాగర్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు, పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ సిహెచ్ సజన్ రావు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు విద్యార్థులను అభినందించారు.

# రంగంపేటలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**

వీర్నపల్లి మండలం రంగంపేటలో మంగళవారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో సేవాలాల్ చిత్రపటాలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డీజే పాటలకు యువతి యువకులు చేసిన నృత్యాలు అలరించాయి. తర్వాత జడ్పీటీసీ కళావతి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తర్వాత సమరసత వేధిక రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతు దేశవ్యాప్తంగా ఉన్న గిరిజనులు ఏకతాటిపైకి తెచ్చిన ఘనత సేవాలాల్‌కు దక్కుతుందన్నారు. శాంతి, అహింస





ధర్మాలను భోదిస్తూ ప్రకృతిని ఆరాధించాలని చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్‌నాయక్, నాయకులు శరత్‌రెడ్డి, లకావత్ తిరుపతినాయక్, జితిన్, ఉస్మాన్, రాజు, లక్‌పతి, లగిశెట్టి శ్రీనివాస్, మేతిలాల్, రమేష్‌చారి, రవి, పవన్, భాస్కర్ మల్లేశం, శ్రీనివాస్, సతీష్, బంజారా యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో తడి పోడి పద్దతిలో కాలుష్య నివారణ

**రామడుగు ప్రభాతవార్త:**



ప్రపంచం మొత్తం కాలుష్యం నియంత్రణ కొరకు కృషి చేస్తుందని అందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో కోర్‌కార్బన్ ఎక్స్ సోల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహాకారంతో పద్మపాని స్వచ్ఛంద సంస్థ వరి పంటలో తడిపొడి పద్దతి పాటించడం ద్వారా కాలుష్య నియంత్రణ కొరకు కృషి చేస్తున్నదని పద్మపాని స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ జి. రవీందర్ తెలిపారు. మంగళవారం రుద్రారం గ్రామ పంచాయితి కార్యాలయంలో రైతులకు తడిపొడి విధానంపై అవగాహాన కార్యక్రమంను నిర్వహించారు. తడిపొడి విధానం వలన దీనిని తగ్గించవచ్చునని తెలిపారు. ఈ పద్దతి పాటించిన రైతులకు కోర్ కార్బన్ ఎక్స్, పద్మపాని స్వచ్ఛంద సంస్థ ద్వారా రైతులకు ఒక ఎకరాకు సంవత్సరానికి రెండు పంటలకు 800 రూపాయలు ప్రోత్సహకంగా ఇస్తామని రవీందర్ తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఎఇఒ రాజేష్ మాట్లాడుతూ వరి పంటలో తడిపొడి విధానం అన్ని రకాలుగా రైతుకు మేలు చేయడంతో పాటు వాతావరణ కాలుష్య నియంత్రణకు కూడా తోడ్పడుతుందని వరి పండించే రైతులు అధికారులు చేప్పిన పద్దతి పాటించాలని అలాగే పద్మపాని సంస్థ ఇచ్చే ప్రోత్సహకాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు పాల్గోన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



జిల్లాలోని రెసిడెన్సి విద్యా సంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టలన వాడెన్ కు జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ అదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిఎంహెచ్‌వో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పిల్లలో వచ్చే వ్యాధుల నివారణ గురించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రక్తహినత గల పిల్లలను గుర్తించి పౌష్టికహారం అందించాలని అన్నారు. ఆహారములో పిండి పదార్ధాలు, కోవులు, మాంసకృత్తులు, ఖనీజ లవణాలు విటమిన్‌లు ఉండాలని అన్నారు. సాధారణ అనారోగ్యాలు అంటూ వ్యాధులు ఉదర కోశ సంబంధ వ్యాధులు మూత్రశాయ, వ్యాధులు, అనారోగ్యలు అంటు వ్యాధులు, చర్మ సంబంద వ్యాధులు నోరు దంత సంబధ వ్యాధులు అవగాహన కల్గియుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ శ్రీరాములు, డి మహేష్, డిఈవో రాధాకిషన్, టింటి బాలయ్య, డిఈఎంవో ప్రభలత, లింగం, జలపతి తదితరులు పాల్గొన్నారు.

## బట్టసంచులు, టీ షర్ట్స్‌లను పంపిణీ చేసిన కేసీఆర్ సేవాదళం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో కూలిపనులకు వెళ్తున్న సోదరసోదరీమణులకు బట్టసంచులు, మరియు టీ షర్ట్స్‌లను అందించాలని స్థానిక బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కల్లెపల్లి సాయి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి మండల జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి పెద్దపల్లి జిల్లా కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు దండే వెంకన్నపటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్యల ద్వారా వారికి బట్టసంచులు మరియు టీ షర్ట్స్‌లను అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణలో భాగంగా కేసీఆర్ సేవాదళం ద్వారా ప్రతీ ఇంటికి బట్ట సంచులు పంపిణీ అనే మహోత్తర కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన వివిధ రకాల రోగాల బారిన ఎవరు పడకూడదు అనే సదుద్దేశంతో లక్ష్మణ్ బట్టసంచులను కుట్టించి పంపిణీ చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ సేవాదళం అనేది బిఆర్ఎస్ పార్టీకి అనుసందంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ అధ్యక్షులు బొద్దుల సాయినాథ్, సాగర్‌రావు, జిల్లా నాయకులు అమరగాని శ్రీనివాస్, జెట్టి సతీష్, కల్లెపల్లి రాజేందర్, లక్ష్మణ్, శంకర్, నంబయ్య, పృథ్వీరాజ్, దుర్గరాజ్, ప్రతాప్, స్వామీ, శ్రీను, రాజయ్య, రాములు, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న మంథనిలో మెగా జాబ్ మేళా

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మంథని నియోజక వర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 20న పుట్ట లింగమ్మ చారిటబుల ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ నాయకులు జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8184982616, 9494991439, 9000937805, 9502741678, 8886265003లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, సిద్ధిపల్లె ఉప సర్పంచ్ జాబు సతీష్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మ గాని అనిల్‌గౌడ్, నాయకులు గసిగంటి అజయ్, రాచకొండ రవి, ఇనగంటి రామారావు, నీలం శ్రీనివాస్, ఇనగంటి జగదీశ్వర్ రావు, ఇటవేన కొమురయ్య, దామెర సంపత్, ఆకుల గట్టయ్య, గడప క్రిష్ణమూర్తి, బోయిని బాలక్రిష్ణ, గాదె సది, వెంగలి రాజయ్య తదితరులున్నారు.




## సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ


**మంథని - ప్రభాతవార్త**




సహాయచారిటబుల్ ట్రస్టు మంథని పట్టణంలోని బంగారు వ్యాపారి కందుకూరి సాగర్ సహాకారంతో గంగాపురి గ్రామానికి చెందిన నిరుపేద అయిన మెంత్రి స్వరూపకు మంగళవారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్‌ట్రస్టుకు చెందిన వారు మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయటానికి తమ ట్రస్టు ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు మేడగోని వెంకటేశ్, ఉపాధ్యక్షుడు బొడ్డు సతీష్, కార్యదర్శి బుద్దార్థి సతీష్ కుమార్, కోశాధికారి కొమురోజు సురేశ్, సభ్యులు ఐతు డేవిడ్, సుందిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన జడ్పీ చైర్మన్

**మంథని - ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గంలోని మల్హర్‌రావు మండలం నాచారం గ్రామానికి చెందిన సామల లత ఆనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్ఓసి మంగళవారం జడ్పీచైర్మన్ పుట్ట మధు అందించారు. బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మదును ఆశ్రయించగా వారికి వెంటనే ఎల్ఓసి రూ. 2,50,000 మంజూరు చేయించి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## గుడి నిర్మాణానికి రూ.5వేల విరాళం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మండలంలోని కిష్టంపల్లెలో నిర్మిస్తున్న ముత్యాల పోచమ్మ గుడి నిర్మాణానికి, జూలపల్లిలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సుందరం ఫౌండేషన్ ఫండర్, కమాన్‌పూర్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బోనాల వెంకటస్వామి 5వేల రూపాయల చొప్పన 10వేలు విరాళంగా అందించారు. ఈ మేరకు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేశారు. కార్యక్రమాల్లో మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మగాని అనిల్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన పాలన అందిస్తున్న ప్రధాని మోడీ

**- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశంలో సమర్ధవంతమైన పాలనను ప్రధాని మోడీ అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. మల్కాపూర్ మండలంలో మల్కాపూర్ శక్తి కేంద్రం ఇన్ఛార్జి గాండ్ల స్వరూప అధ్యక్షతన ప్రజా గోస-బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ను మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేద ప్రజలు అందుబాటులో ఉండే విధంగా పరిపాలలన సాగిస్తూ రోజుకు 18గంటల పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పూర్తిగా అవినీతి జరిగిందని, దేశంలో ఆ సమయంలో ఎక్కడ ఎందులో చూసిన కుంభకోణాలే వెలుగు చూశాయని, ప్రధానిగా మోడీ అధికారంలోకి వచ్చాక అవినీతి రహిత పాలనను అందిస్తున్నారని అన్నారు. భారత దేశాన్ని ఆర్థికంగా ఐదవ స్థానంలో చేర్చిన గొప్ప వ్యక్తి మోడీ అని కొనియాడారు. ఇక రాష్ట్రంలో కెసిఆర్ పాలన గురించి చెప్పాల్సిన అవసరం లేదని, బంగారు తెలంగాణ అని చెబుతూ తన కుటుంబాన్ని మాత్రమే బంగారు మయం చేసుకున్నారని అన్నారు. దేశంలో అందుతున్న విధంగా పాలన రాష్ట్రంలో అందాలంటే బిజెపి అధికారంలోకి రావాలని, దీని కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెంట కుమార్, కాంపల్లి రవి, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, క్యాతం వెంకట రమణ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మిట్టపల్లి సతీష్ కుమార్, గాండ్ల ధర్మపురి తదితరులున్నారు.

## మత్స్య గిరీంద్ర స్వామి హుండీ లెక్కింపు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు జరిగిందని మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ సాగి మలహాల్ రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి 2023 బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఫిబ్రవరి 1 నుండి 5 వరకు నిర్వహించిన హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మదాయ శాఖ ఉత్తర్వుల మేరకు జరిగిందని, హుండీ ఆదాయం రూ. 14,079,20 వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొకిరాల కిషన్ రావు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇంచార్జీ ఈవో సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఉమ్మెంతల సుగుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సునీత తిరుపతి, సంపత్, తిరుపతి రెడ్డి, ఆలయ ప్రధాన పూజారులు శేషం మురళీధర్ ఆచార్యులు, టిఆర్ఎస్ నాయకులు సతీష్ రెడ్డి, ఆలయ సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యోమాలను ఆపలేరు

**- సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అక్రమ అరెస్టులతో ఉద్యోమాలను ఆపలేరని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి మంగళవారం గోదావరిఖని నుంచి వెళ్లేందుకు సిద్ధమవుతున్న సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రతినిధులను గోదావరిఖని వన్టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి వన్టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ పరిపాలనకు నిదర్శనమని అన్నారు. భవిష్యత్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని చెప్పారు. బలమైన కార్మిక వర్గం బిఎంఎస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక రాజకీయ వాదులు రాజకీయ కుట్రలు చేసి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అరెస్టయిన వారిలో నాయకులు యతిపతి సారంగపాణి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్,వడ్డెపల్లి కుమారస్వామి, పెండం సత్యనారాయణ, ఊరగొండ తిరుపతి, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోతరబోయిన విఎస్ కుమార్, పోతరాజు భాస్కర్ తదితరులున్నారు.

## ఇసుక డంప్లు సీజ్ చేయాలని గ్రామస్థుల దీక్ష

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాల సరిహద్దు గల మానేరు వాగు నుండి ఇసుక క్వారీ కాంట్రాక్టర్ పనులను గత కొద్ది రోజుల క్రితం పై గ్రామాల ప్రజలు అడ్డుకున్న తిరిగి పనులను ప్రారంభించి ఇసుకను డంప్ చేస్తుండడంతో మంగళవారం అడ్డుకుని దీక్ష చేసి, అనంతరం డంప్ చేసిన ఇసుకను సీజ్ చేయాలని మండల తహశీల్దార్ దండిగా రాజయ్యకు రైతు పరిరక్షణ సమితి అధ్యక్షులు ముదిగంటి వెంకట్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డిని కలిసిన మండల ప్రజా ప్రతినిధులు

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ గత మూడు రోజుల క్రితం వీణవంక మండల కేంద్రం వాసి, యువ నేత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని ప్రభుత్వ విప్, చీఫ్ విప్ భానుప్రసాద్ రావులను నియమించడంతో మంగళవారం మండలం నుండి ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాదవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎంపిటిసి ల సంఘం అధ్యక్షులు సంజీవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర యువ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి, సర్పంచ్ అనూష సతీష్, విండో డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు హైదరాబాద్లోని ఎమ్మెల్సీ నివాసానికి వెళ్ళి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేదనయం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.



## రస బసగా మండల సర్వసభ్య సమావేశం

**అధికారులు రెవెన్యూ అధికారుల తీరు పట్ల సర్పంచులు ఆగ్రహం**

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ తానుపర్తి స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో ఎన్నో సమస్యలున్న అధికారులు పట్టించుకోవడంలేదని సర్పంచులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజల సమస్యలతో సతమతమవుతున్న అధికారులు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రతి శాఖలో సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారం కావడంలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు జీతాల కోసమే పని చేస్తున్నారని అధికారులను నిలదీశారు. 10వ తరగతి పరీక్షల సమయంలో సుల్తాన్పూర్ లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు టీచర్ ను బదిలీ చేయడం ఏమిటాని సుల్తాన్పూర్ సర్పంచ్ కె.వెంకటేశ్వరరావు,ఎంఈవో కవితను ప్రశ్నించారు. రేకల్దేవ్పల్లి,రాములపల్లె నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్థులు పట్టించిన చర్యలు తీసుకోకుండా విదిలివేయడంపై సర్పంచి విజేందర్రెడ్డి,తహసీల్దార్ ను నిలదీశారు. ఒక అధికారి అయ్యుండి జెసిబి ఓనర్లు పిలిపించి మాట్లాడతా ఆనడం కొసమెరుపు ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన బిల్లులు రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకుపోయిన సమాదానం దాటవేస్తున్నారని పలువురు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ మండల సమస్యలపై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన తానుపర్తి భాను ప్రసాద్రావును శాసనమండలి విప్గా నియమించినందున సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,ఎంపీడీవో శ్రీవాసమూర్తి, తహసీల్దార్ నాగరాజమ్మ,సర్పంచులు బూర్ల సింధుజ, మాడకొండల్ రెడ్డి,కే.వెంకటేశ్వర్రావు,గొల్లె కావేరి, విజేందర్రెడ్డి,సింగిరెడ్డి,ఎల్లవ్వ,తంగేళ్ల స్వప్న,ఐలయ్యయాదవ్తో పాటు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్లో విజేతలకు బహుమతులు ప్రధానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ డిఈఓ ఆదేశానుసారం జిల్లా సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సైన్స్



టాలెంట్ టెస్ట్ మంగళవారం జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సైన్స్ టాలెంట్ టెస్ట్లో విజేతలుగా నిలిచిన జి. సహస్ర జడ్పిహెచ్ఎస్ బాయ్స్ జమ్మికుంట, దిలీప్ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ జమ్మికుంట కు చెందిన విద్యార్థులకు ఎంఈవో విడపు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, మండల సైన్స్ ఫోరం బాద్యులు పొత్తూరి దేవదాస్, రామచంద్ర రావు, ప్రభాకర్ రెడ్డి, భజన నాయక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ ఆదాయపు పన్ను పూరింపులు

**జగిత్యాల,ప్రభాతవార్త :** పెన్షనర్లు ఈనెల 20వ తేదిలోపు సంబంధించిన ట్రెజరీ కార్యాలయంలో ఆదాయపు పన్ను స్టేట్ మెంట్స్ దాఖలు చేయాల్సి ఉన్నందున తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్ల్ పూరించి పెన్షనర్లకు సహకరిస్తున్నారు. మంగళవారం టీ రెవెన్యూ భవన్‌లో ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను ప్రాథమిక అంశాలపై పెన్షనర్లకు అవగాహన కల్పించారు. ఆరోగ్య భీమా ఆర్థిక భద్రతకు ఎంతో కీలకం కాబట్టి అది ఖచ్చితంగా చేయాల్సిన ఖర్చు అన్నారు.ఆ భీమా వలన వచ్చే పన్ను మినహాయింపు ఎంతో కొంత మన భారాన్ని తగ్గిస్తుందన్నారు. అలాగే నేషనల్ సేవింగ్స్ స్కీం ద్వారా గరిష్టముగా రూ.50 వేలు దాకా మినహాయింపు పొందవచ్చున్నారు.రిటర్నులు దాఖలు చేసేటప్పుడు మీ స్టేట్ మెంట్ ఒకసారి సరి చూసుకోవాలని సూచించారు.ఈ ఫైలింగ్ విధానం జిల్లా ఉపాధ్యాక్షులు పిసి హన్మంతరెడ్డి వివరించారు. పెన్షనర్స్ దాఖలు చేయాల్సిన స్టేట్ మెంట్లు ఎంతో ఓపికతో పూరించిన రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంతరెడ్డి,రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్, రిటైర్డు మార్కెంటింగ్ సెక్రెటరీ గౌరిశెట్టి విశ్వనాథం లను



అభినందించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్,పి.అశోక్‌రావు,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్టల్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు విద్యాసాగర్, మురళిధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్టుపల్లి అధ్యక్షుడు మురళీధర్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, ధర్మపురి అధ్యక్షుడు కె.గంగాధర్, జిల్లా, వివిధ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటి ముందు మృతదేహంతో ధర్నా

- గల్ఫ్ జేపీసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**వేములవాడ, ప్రభాతవార్త :** దుబాయి నుంచి వచ్చిన మృతుని శవపేటికను మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఇంటిముందు ఉంచి గల్ఫ్ కార్మికులు నివాళులు అర్పించిన సంఘటన వేములవాడ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా గల్ఫ్ జేపీసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్‌తో సహా మరికొందరు కార్మిక నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌కు చెందిన వలస కార్మికుడు లంకదాసరి వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల దుబాయిలో మృతిచెందాడు. దుబాయిలోని సామాజిక సేవకుడు గుండెల్లి నర్సింలు చొరవతో వెంకటేష్ శవపేటిక మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్నది. హైదరాబాద్ నుండి మృతుని స్వగ్రామ గంభీర్‌పూర్‌కు అంబులెన్స్‌లో శవపేటికను తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఇంటిముందు శవపేటికను అంబులెన్స్ నుండి కిందికి దింపి గల్ఫ్ కార్మికులు నివాళులర్పించారు.

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలి...:** జేపీసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కేసీఆర్ మాట తప్పాడన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని ఎగవేశాడన్నారు. అధికార బిఆర ఎస్ ఎమ్మెల్యేలు దీనికి పూర్తి బాధ్యత వహించాలని అందుకే ఎమ్మెల్యే ఇంటి ముందు గల్ఫ్ అమరునికి శాంతియుతంగా నివాళులు అర్పించామన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై పోరాడటంలో ప్రతిపక్షాలు విఫలమైనాయని రవిగౌడ్ అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల ఇంటిముందు ఇదేవిధంగా చేస్తామన్నారు.

**ఉత్తర తెలంగాణలో ఉధృతం కానున్న గల్ఫ్ ఉద్యమం...:** ఉత్తర తెలంగాణలో 14 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో ఉన్న కార్మికులు, గ్రామాలలోని వారి కుటుంబ సభ్యులు, గల్ఫ్ నుంచి వాపసు వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డ గల్ఫ్ రిటనీ కార్మికులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రవిగౌడ్ అన్నారు.

### వార్త కథనానికి స్పందన
## ఐదు అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టివేత

**రామగిరి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమ ఇసుక దందా పదుల సంఖ్యాల ట్రాక్టర్ల కొద్ది కొనసాగుతుందని. అయితే ఈదందాకు మండలంలోని ఓ దళారితో పాటు అక్రమ ఇసుకను అడుకోవాల్సిన సంబంధిత కిందిస్థాయి సిబ్బందే పాత్రధారులైతున్నారని ప్రజల్లోంచి జోరుగా వినిపింస్తోందని దీనిపై మంగళవారం “వార్త దినపత్రిక“లో ప్రచురించిన కథనంకు ఎఫెక్టు మంగళవారం ఉదయం పడింది. దీంతో అక్రమంగా ఇసుక తరలకుండా కాపాడటంకు నియమించిన ప్రత్యేక (స్కాడ్) సిబ్బంది ఐదు ట్రాక్టర్లో అనుమతులు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్లును పట్టుకున్నారు. అనంతం వాటిని రామగిరి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ అనుమతులు లేకుండా తరలించి పట్టుబడిన ట్రాక్టర్లు ఎంతఫైన్ వేస్తారో చూడాలి.

**ఒక్కరోజే ఐదు అక్రమ ట్రాక్టర్ల పట్టివేత రోజూ పదుల్లో సంగతేంటి.?**

అయితే పలువార్త పత్రికల్లో కథనాలు వచ్చిన వేంటనే తక్షణ చర్యలు చేపట్టిన సంబంధిత అధికారులు ఐదు ఆక్రమంగా ఇసుకను తరలిస్తున్న



ట్రాక్టర్లు పట్టుకున్నారు. ఇదే విధంగా అంకితభావంతో రోజు పాత్రాధారులుగా కాకుండా పనిచేస్తే ప్రభుత్వంకు ఆదాయం సమకురుతుందని ప్రజల్లోంచి ఆశాభావం వ్యక్తంమైతుంది. మరీ ఈదశగా ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటే కింది స్థాయి సిబ్బంది పని చేస్తారో, లేకా మళ్ళీ రాత్రి కాగానే దళారితో చేతులు కలిపి పాత్రాధారులుగా పని చేస్తారో చేడాలి.

## కుక్కలగుడూర్‌లో శక్తి కేంద్ర సమావేశం

**పాలకుర్తి, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కార్నర్ మీటింగ్స్‌లో భాగంగా రామగుండం నియోజక వర్గం కుక్కలగుడూర్ గ్రామంలో శక్తి కేంద్ర సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. కుక్కలగుడూర్, వేంనూర్ శక్తి కేంద్రాల పరిధిలో జరిగిన ఈ సమావేశానికి రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శక్తి కేంద్ర సమావేశాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే రామగుండం నియోజక వర్గంలోని పాలకుర్తి మండలంలో ఈ మొదటి సంవత్సరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రపంచంలోనే శక్తివంతమైన నాయకునిగా గుర్తింపు పొందుతున్నాడని అన్నారు. ప్రపంచ దేశాలన్ని భారత దేశం వైపు చూస్తున్నాయంటే నరేంద్ర మోడీ పని తీరని ఆయన అన్నారు. భారత దేశం మరింత పటిష్టంగా ఉండాలన్న, మరింత అభివృద్ధి చెందాలన్న నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా కెసిఆర్ మార్చాడని సొమారపు సత్యనారాయణ అన్నారు. తన సొంత కుటుంబ ఎదుగుదల కోసం రాష్ట్రాన్ని ఆయన అప్పుల కుంపటిగా మారుస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షులు పత్తి సంజీవ్, ప్రధాన కార్యదర్శి బాలసాని మల్లేశం, కిసాన్ మోర్చ అధ్యక్షులు మాదాసు రాజేశం, కుక్కలగుడూర్, వేంనూర్ శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి ఎలుక సంతోష్ గౌడ్‌తోపాటు బిజెపి పార్టీ యువజన విజయేందర్, బత్తిని చింటు తదితరులున్నారు.



### రామగుండం కమీషనరేట్‌లో
## పలువురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మల్టీజోన్ వన్ పరిధిలో పని చేస్తున్న పలువురు ఇన్‌స్పెక్టర్ల బదిలీల్లో భాగంగా రామగుండం కమీషనరేట్ పరిధిలోని వారు పలువురు బదిలీ అయ్యారు. రామగుండం సిఎస్‌బిలో ఉన్న వెంకటేశ్వర్లును ఖమ్మం జిల్లా కారేపల్లికి, మంచిర్యాల టౌన్‌లో పని చేస్తున్న నారాయణను ఖానాపూర్‌కు, రామగుండం టాస్క్‌ఫోర్స్‌లో పని చేస్తున్న క్రిష్టా రెడ్డిని లక్షెటిపేట్‌కు, లక్షెటిపేట్‌లో పని చేస్తున్న కరీముల్లాను ఐజి ఆఫీస్‌కు, బెల్లంపల్లి టౌన్‌లో పని చేస్తున్న రాజును మంచిర్యాల టౌన్‌కు బదిలీ చేస్తూ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఉత్తమ సేవలకు
## పురస్కారాలు 9 మంది ఎంపిక

- నేడు కరీంనగర్‌లో ప్రధానం






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అంజలీ మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన జగిత్యాల జిల్లాకు చెందిన పలువురికి అవార్డులను అంజలీ మీడియా ఫౌండేషన్ చైర్మన్ కామిశెట్టి రాజు ప్రకటించారు.బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంజలీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కుమార్ తెలిపారు.ఆధ్యాత్మిక రంగంలో పొలాసలో లలితమాత ఆలయ నిర్మాణం,మహిళలు, భక్తుల్లో ఆధ్యాత్మిక భావన కలిగిస్తున్న చెల్లం స్వరూప (ఆధ్యాత్మిక రత్న),గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి పాటుపడుతున్న పెగడపెల్లి మండలం బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణికి (ఉత్తమ సర్పంచ్),పలు సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న నమిలికొండ సాకేతా,గుండేటి రాజు,తవుటు రాంచంద్రం,కర్ణకంటి మంజులరెడ్డి,కటుకం గణేష్,చింత సుధీర్,తాడూరి శ్రీనివాస చారికి జాతీయ సేవా రత్న పురస్కారాలకు ఎంపికయ్యారని కుమార్ తెలిపారు.జగిత్యాల ప్రెస్‌క్లబ్ ద్వారా పాత్రికేయులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూనే గ్రామాల్లో వైద్య శిబిరం,అంతర్జాతీయ మహిళా దినోత్సవం,ఉగాది పురస్కారాలతో సమాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డికి (ఉత్తమ జర్నలిస్ట్) అవార్డును ఎంపిక చేశామన్నారు.వీరందరికి నేడు అతిథుల చేతుల మీదుగా పురస్కారాలను అందజేస్తామని పేర్కొన్నారు.వీరికి అవార్డులు రావడం పట్ల పలువురు అభినందించారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలి వెళ్ళిన కార్మికులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జరిగే కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా తోట ధర్మేందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు, గూడ్స్, పాసింజర్ ఆటో కార్మికులు, బీడీ కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ హాస్పిటల్‌లో ప్రతి కార్మికుడికి ఉచిత వైద్యం అందించేలా చూడాలని, ప్రతి కార్మికుడి పిల్లలకు విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని వివిధ రకాల సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వాలు చూడాలని లేని పక్షంలో తెలంగాణలో అసెంబ్లీని, ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా నాయకులు రాయినిపట్ల తిరుపతి, జాల లక్ష్మణ్, శ్రీనివాస్, రజాక్ మౌలానా, నరేష్, పోచయ్య, బాలపోచవ్వ, రాజు, నర్సవ్వ, బాలలక్ష్మి, రాజయనయ, లక్ష్మి, భిక్షపతి, సత్యప్ప, రాజేందర్, ప్రశాంత్, భారతీయ మజ్దూర్ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో మున్నూరుకాపు సంఘం అద్యక్షులు తోట రాజన్న పటేల్ ఆద్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా చల్ల క్రిష్ణ పటేల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సత్తు శ్రీను పటేల్, మాజీ అద్యక్షులు సత్తు నర్సయ్య పటేల్, సత్తు వెంకన్న పటెల్, మల్యాల మహేందర్ పటేల్, ఎంపిటిసి సభ్యులు తోట కోటేష్ పటేల్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి పటేల్, వార్డు సభ్యులు సత్తు తిరుపతి పటేల్ సత్తు పర్శురాం పటేల్, సత్తు శ్రీను పటేల్, సత్తు లక్ష్మయ్య పటేల్, సత్తుహరీష్ పటేల్, మల్యాల రమేష్ పటేల్, ఆవుల సాగర్ పటేల్, గాండ్ల జలపతి పటేల్ పాల్గొన్నారు.

## పులికి గౌడ సంఘ సభ్యుల సత్కారం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గౌడ సంఘం ఆద్వర్యంలో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పథకాన్ని సాధించిన చిప్పకుర్తి గ్రామానికి చెందిన పులి ఆంజనేయులు గౌడ్‌ను మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు కొండ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాక్షులు సుద్దాల మల్లేశం గౌడ్, డైరెక్టర్లు సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ముస్తాబవుతున్న శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం

**-- ఉత్సవ కార్యక్రమాల కరపత్రం విడుదల చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిదీలోని ఆబాది జమ్మికుంటలో ఉన్న పురాతన శ్రీ మహాలింగేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలకు కమిటి సభ్యులు ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ముద్రించిన ఉత్సవాల కార్యక్రమాలతో కూడిన కరపత్రాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. ఎంతో మహిమ కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. స్వయంభుగా ఆ పరమేశ్వరుడు వెలిసిన ఆలయంగా గుర్తింపు పొందిన ఈ దేవాలయంలో భక్తులు ప్రతి మహా శివరాత్రికి వేల సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని చైర్మన్ అన్నారు. ఫిబ్రవరి నెల 15వ తేది నుండి 19 వ తేది వరకు జరిగే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు రావికంటి సదాశివుడు, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, ఆలయ కమిటి సభ్యులు దిటి ధర్మేందర్, కోరే సతీష్, పంజాల అనిల్, కొమ్ము రాజు, దయ్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం

**-- ఓదెల మల్లన్న గుడికి సిఎం కేసీఆర్ 100 కోట్లు కేటాయించాలి**

**-- మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మల్లన్న గుడికి సిఎం కేసీఆర్ 100 కోట్లు కేటాయించాలని పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర అఖిలపక్షం ఆద్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... రేపు ఉద్యమ రథసారధి, సిఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ కు వస్తున్న సందర్భంగా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయానికి నిధులు కేటాయించాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల కొండగట్టు అంజన్న ఆలయం, వేములవాడ రాజన్న ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయం అన్నారు. అలాగే అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్న పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలని ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భాల్లో జిల్లాలో ప్రతి ఉద్యమం మల్లన్న గుడి నుండి ప్రారంభమైందని వారన్నారు. రైలు మార్గం ఉన్నందున భక్తులు, ఇతర రాష్ట్రాల నుండి అధికంగా వస్తున్నారని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న గుడి అభివృద్ధికి నోచుకోలే కపోవడం చాలా బాధకరమని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా స్పందించి మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తక్షణమే వంద కోట్లు కేటాయించి ఓదెలమల్లన్న అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రయ్య, శంకర్, నరసింహా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్, డీ వార్మింగ్ పై అవగాహన ర్యాలీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో హెల్త్ మేళాలో భాగంగా వావిలాల గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది క్యాన్సర్, డి వార్మింగ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. జీవనశైలి మార్పులు, రెగ్యులర్ చెకప్‌లు, ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం గురించి కొంచెం అవగాహన ఉంటే ప్రపంచ వ్యాప్తంగా ఈ మరణాలలో 40 శాతం నివారించవచ్చునని తెలిపారు. అనేక రకాల క్యాన్సర్‌లను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. వాస్తావానికి, ప్రమాద కారకాలను నివారించడం, నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా ప్రస్తుతం 30 - 50 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చునని, ఆరోగ్య కరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చునని పేర్కొన్నారు. పొగాకు వాడకండి, పండ్లు కూరగాయాలు పుష్కలంగా తినండి, ప్రాసెస్ చేసిన మాంసాలను పరిమితం చేయండి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి. శారీరకంగా చురుకుగా ఉండండి. నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధులు వాటి నివారణ పిల్లలు ఏ విధంగా శుభ్రంగా ఉండాలి



అనే తదితర అంశాలపై పిల్లలకు అవగాహనకల్పించారు. ఈ అవగాహన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా, కమ్యూనిటి హెల్త్, ఆఫీసర్ శంకర్ రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ రామకృష్ణ, ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారంలో ఆరోగ్య మేళ అవగాహన సదస్సు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాజారం ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మేళను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవి శంకర్ మాట్లాడుతూ.... టిబి, లెప్రసీ, క్యాన్సర్ వ్యాధులను నియంత్రణ, నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే సైక్లింగ్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని, విద్యార్థుల స్థాయి నుండి పెద్దల వరకు వ్యాయామం, సైక్లింగ్ అవలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైక్లింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప కేంద్రం ఏఎన్ఎం జె. శైలజ రాణి తో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన ఒటర్‌కారి శేఖర్ అనే యువకుడు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెంది, అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉండగా మంగళవారం వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కేంద్రంకు చెందిన గుండేటి రవితేజ, సంతోష్‌లు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ అనారోగ్యంతో అప్పుల పాలై కుటుంబం అనేక అవస్థలు పడడంతో నగదు సహాయాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని గజమాలతో సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కౌశిక్ రెడ్డి భవిష్యత్తులో కేసీఆర్ ఆశీస్సులతో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకుంటూ కౌశిక్ రెడ్డికి హుజురాబాద్



నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్లపల్లి అశోక్, కనవేన నాగరాజు, రాచపల్లి ప్రశాంత్, సముద్రాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం

## -- వారికే నా జీవితం అంకితం
## -- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బలమని, వారే తమకు దేవుళ్ళని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ముద్రించిన 2023 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఉన్న క్యాలెండర్‌ను తయారు చేయించిన అనిల్ గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ.... ప్రజల కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల బిఆర్ఎస్‌కు అండగా ఉన్నారని తెలిపారు.



సిఎం కేసీఆర్ అన్ని వర్గాల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్న సంక్షేమం విషయంలో మాత్రం వెనక్కి తగ్గడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, కేంద్రం కక్షసాదింపు చర్యలను వివరించాలని తెలిపారు. ప్రజల అండదండతోనే బిఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, ఈ ఏడాది జరిగే ఎన్నికల్లో మరోమారు విజయం సాధించి హ్యాట్రిక్ కొడతామని వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎంపిటిసి పుప్పాల కనకయ్య, సర్పంచ్ శంకర్, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, దుండ్రా రాజయ్య, సాయిని వెంకట్ రెడ్డి, వంతాడుపుల సంపత్, గంగిపల్లి సంపత్, తిరుపతి, మురళి, రైతుబంధు అధ్యక్షులు శంకరయ్య, రాజమొగిళి, కిష్టయ్య, బినపల్లి బాలయ్య, కొమురయ్య, రాజయ్య, శ్రీనివాస్, కిషోర్, సంపత్, శ్రీను, జలపతి, అశోక్, సతీష్, సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలి చీఫ్ విప్‌ను అభినందించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



శాసన మండలి చీఫ్ విప్‌గా నియమితులైన టి.భాను ప్రసాద్ రావుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ అభినందనలు తెలిపారు. మంగళవారం భానుప్రసాద్ రావును ఆయన శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యాధికుడిగా పేరు తెచ్చుకొని, విద్యార్థి దశ నుంచే రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించిన భాను ప్రసాద్ రావును చీఫ్ విప్‌గా నియమించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మూడుసార్లు శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన భాను ప్రసాద్ రావుకు మండలిలో దక్కిన అత్యున్నత పదవీతో పెద్దపల్లి జిల్లా ప్రజలకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షునిగా రత్న కొమురయ్య

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షునిగా రత్న కొమురయ్య నియమితులయ్యారు. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ ముత్తారం మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకపు ఉత్తర్వులను మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా రత్న కొమురయ్యకు అందజేశారు. తనను నియమించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, నాయకులు మద్దెల రాజయ్య, ఎడవేన సంపత్‌కు, సహకరించిన మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మైనారిటీ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్‌కు రత్న కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఓబిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు రత్న రవీందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు అల్లాడి గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి సుదాడి సంపత్ రావు, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రత్న శంకర్, ప్రచార కార్యదర్శి చేరాల వెంకటయ్య, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, వార్డు సభ్యుడు ఆకోజు అశోక్, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, లక్కం ప్రభాకర్, కసివొజ్జుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని గుండారం గ్రామానికి చెందిన పిడుగు భీమయ్య, దండె సతీష్, పసులోటి చంద్రయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబా లను, ప్రమాదంలో గాయ పడిన రాచకొండ రాధ రాజేశంలను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంగళ వారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్‌పూర్ మార్కెట్ చైర్మన్ దాసరి రాయలింగు, సిద్ధిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, కమాన్‌పూర్ ఎంపిటిసి 2 బోనాల వెంకటస్వామి, గుండారం ఉప సర ్పంచ్ రాచకొండ చ ంద్రమౌళి, కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, నాయకులు రాచకొండ రవి, ఇనుగంటి రామారావు, బొల్లపల్లి శంకర్ గౌడ్, ఓదెలు, మల్యాల భాస్కర్, మెరుగు కుమార్, పిట్టల స్వామి, సాన సురేష్ తదితరులున్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ల దరఖాస్తులకు గడువు పెంపు


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల దరఖాస్తు గడువును ఫిబ్రవరి 20వ తేదీ వరకు పొడగించినట్లు రామగుండం తహశీల్దార్ జావెద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ఈ దరఖాస్తు గడువును ఉపయోగించుకొని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని నిరుపేదలెవరైనా ఉంటే సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్జిదారులు దరఖాస్తులను తహశీల్దార్ ఆఫీస్‌కు తీసుకు రాకుండా మీ సేవ నిర్వహకుల ద్వారానే పంపించాలని కోరారు.

## రామగుండం సిపి రెమా రాజేశ్వరీని కలిసిన పెద్దపల్లి జడ్పి చైర్మన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామగుండం సిపి రెమా రాజేశ్వరీని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం కమీషనరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో మంగళవారం కలిసి పూలబొకే అందజేశారు. ఆయన వెంట కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు ఉన్నారు.




## సమస్యల రహిత రామగుండంమే లక్ష్యం

### - ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సమస్యల రహిత రామగుండంమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గడపగడపకు కెసిఆర్ సంక్షేమ ఫలాలు-ఇంటింటికి చందరన్న పాదయాత్రలో భాగంగా సోమవారం రాత్రి 42వ డివిజన్ శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే నిద్రించారు. ఉదయం డివిజన్‌లో ఇంటింటికి ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం అభివృద్ధికి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీలో రామగుండం సమస్యలపై వివరించి వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వంచే పనులు చేయించడం జరుగుతుందని అన్నారు. అవి జీర్ణించుకోలేకనే తనపై విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, కొమ్ము వేణు, అడ్డాల గట్టయ్య, దాతు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో పుల్వామా జవాన్లకు ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులచే వీర జవాన్ల ఆత్మ శాంతి కోసం మంగళవారం జైజవాన్ అను మానవహారంగా ఏర్పడి జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ 2019 14 ఫిబ్రవి పుల్వామా దాడి జరిగిన రోజు మన జవాన్లు దేశం కోసం ఉగ్రవాదుల చేతిలో వీర మరణం పొందిన రోజని, వాళ్ల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. అదేవిధంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్లను, వారి త్యాగాలను విద్యార్థులకు వివరించి వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఎవో సురేష్, రాజిరెడ్డి, విభాగధిపతులు డాక్టర్ నటరాజన్, స్వాతి, పద్మిని, సీనియర్ అధ్యాపకులు వంశీ తదితరులున్నారు.

## సామాజిక కార్యకర్త తోట శ్రీనివాస్ మృతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన తోట శ్రీనివాస్ (44) అనే సామాజిక కార్యకర్త మంగళవారం ఉదయం మృతి చెందాడు. పట్టణంలో ఎక్కడికైనా స్వచ్ఛందగా పోయి పేద వారిని ఆదుకునే స్వభాగం గల శ్రీనివాస్ ఒకేసారి షుగర్ లెవల్స్ పెరిగి పోవడంతో మృతి చెందాడు. ఆయన ఆకస్మిక మరణం పట్ల శివాజీనగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# స్పీడ్ బ్రేకర్లు లేక తరచూ ప్రమాదాలే...

**బెజ్జూర్,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండలంలోని సోమిని వెళ్లే ప్రధాన రహదారిపై మంగళవారం గోల్కొండ వద్ద ట్రాక్టర్ బోల్తా పడ్డ సంఘటన చోటు చేసుచేసుకుంది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి అపాయం జరగ నప్పటికి పెద్ద ప్రమాదం తప్పింది. ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంతో వెళ్తుతున్న సందర్భంలో రోడ్డు పక్క ఉన్న ఓ ఇంటి ప్రహారీ గోడను ఢీ కొట్టి ట్రాక్టర్ బోల్లా పడ్డట్లు స్థానికులు తెలిపారు. మద్యం మత్తులో వాహనదారులు విపరీ తమైన వేగంతో వస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే పాఠశాల ఉన్నందున ప్రతినిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కిరాణా షాపుకు వెళ్లే వారు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే భయంలో వెళ్లాల్సి వస్తుందని స్థానికులు తెలుపుతున్నారు. ఈ ఘటనకు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడమే కారణమని వారు వాపోతున్నారు. రోడ్డును వేసిన కాంట్రాక్టర్ జనావాసాలు ఉన్న ప్రాంతంలో గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు వేయలేదని తాము అడిగినప్పటికి పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

# రక్తదానం... మహాదానం

**-ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

రక్తదానం మహాదానమని, రక్తదానం చేయడంతో పలువురి ప్రాణాలను కాపాడిన వారవుతారని ప్రతీ ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబి రానికి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం చేసే రక్తదానం వల్ల ఆపదలో ఉన్న తలసేమియా, గర్భిణీ, క్యాన్సర్, రోడ్డు ప్రమాదాలు జరిగి ఆపరేషన్ సమయంలో రక్తం అవసరం ఉన్న వారి జీవితాలను కాపాడిన వాళ్లమవుతామని అన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులను, మహిళలను ఈ



సందర్భంగా ఎమ్మెల్యే అబి, నందించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్ష నిబంధనలు పాటించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షల్లో బోర్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. మంగలవారం పరీక్షల ఎగ్జామీనర్లకు జూమ్ మీటింగ్ నిర్వహించి బోర్డు నియమ నిబంధనలు పాటించాల్సిన పద్దతుల గురించి వివరించారు. ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలో భాగంగా జనరల్, ఒకేషనల్ సబ్జెక్టుల అధ్యాపకులు ప్రాక్టికల్ పరీక్షలకు ఒక సెషన్ ముందుగా కేందద్రాలకు చేరుకొని, ల్యాబ్‌లను పరిశీలించాలని, ప్రయోగ పరీక్షలు నిర్వహించడానికి గతు వసతులను పరిశీలించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు అన్ని ఏర్పాట్లు చేసి ఉన్నారని అన్నారు. పరీక్షకు ఒక అర గంట ముందు 8.30 గంటలకు ప్రశ్నాపత్రం ఓటీపితో పరీక్ష ప్రశ్నలను ప్రింట్‌చేసుకొని నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో వేళలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఇంటర్ బోర్డు నియమావళికి లోబడి సబ్జెక్టు పరీక్షకులు ఏ పూటకాపూట మార్కులు నమోదు చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సం జనరల్ విద్యార్థులు 2713 , ఒకేషనల్ మొత్తం 1463 మంది విద్యార్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటి సభ్యులు నైతం శంకర్, తిరుపతి, నిర్వాహక సంబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కొరకు ప్రభుత్వం పెట్టపీఠ

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు**

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త :**

జిల్లాలోని అర్హులైన ట్రాన్‌స జెండర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి క్రింద యూనిట్ల మంజూరు కొరకు ప్రభుత్వం విక లాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి పునరావాస పథకం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు తెలిపారు. అర్హులైన ట్రాన్స్ జెండర్లు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని తర్వారా స్థిరమైన ఆదాయాన్ని పొంది సాధారణ జీవనాన్ని గడపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాకు 2 యూనిట్ల ద్వారా 1 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, దరఖాస్తు చేసుకునే ట్రాన్స్ జెండర్లు సంబంధిత జిల్లా కలెక్టర్ జారి చేసిన గుర్తింపు కార్డు, కాంపిటెంట్ అథారిటీ జారి చేసిన ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు .

## నంబాల జాతరను విజయవంతంచేయాలి

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు**

**రెబ్బెన,ప్రభాతవార్త :**

జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల ఓం శ్రీ ప్రసన్న పరమేశ్వర ఆలయంలో ఈనెల 17,18,19వ తేదీలలో జరగనున్న జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టరేట్ చాంబర్‌లో రెబ్బెన మండల జడ్పిటిసి వేముల సంతోష్, ఫాక్స్ చైర్మన్ కర్నాతం సంజీవ్, నంబాల సర్పంచ్ సోమశేఖర్, శివాలయం చైర్మన్ రంగు మహేశ్‌తో కలిసి జాతర సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంబాల ఆలయంలో పరిధిలో జరిగే జాతర కొరకు ఆలయం అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు. ఆర్‌టిసి బస్సులు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖా ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ షాకీర్ హుస్సేన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



గత రెండు సంవత్సరాల క్రితం లడఖ్‌లో కొండ చరియలు విరిగి పడిన ప్రమాదంలో కాగజ్‌నగర్ పట్టణం రిక్షా కాలనీకి చెందిన ఆర్మీ జవాన్ షాకీర్ హుస్సేన్ మృతిచెందాడు. ఈ విషయాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వగా అందులో భాగంగా ప్రభుత్వం తరపున రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంగళవారం షాకీర్ హుస్సేన్ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 25లక్షల చెక్కును షాకీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, కౌన్సిలర్లు, రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## పాశ్చాత్య దేశాల సంస్కృతి మనకొద్దు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



పాశ్చాత్య దేశాల సంస్కృతికి యువత దూరంగా ఉండి దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని హిందూవాహిని జిల్లా అధ్యక్షురాలు దివ్య అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం మన సంస్కృతి కాదని, అది విదేశాల విష సంస్కృతి అని, మన దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా ప్రతినిధులు అనన్య, కావ్య, హిందూవాహిని జిల్లా సంయోజక్ కందుల హరీష్, పట్టణ అధ్యక్షులు చందుల శంకర్, సిందె అజయ్, మంద పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ శక్తి కేంద్ర ఇంచార్జి బాశెట్టి శివ, సహ ఇంచార్జి ఇనుముల స్వామి, మండల అధ్యక్షులు టేకు ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రజాగోస బిజేపి భరోసా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేత, మాజీ ఎంపి రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌కు హాజరైన నాయకులు ప్రజలకు కేసీఆర్ మోసపూరిత పథకాలపై అవగాహన కల్పించి, చైతన్యపర్చాలన్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ పల్లెల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, నాయిని సంతోష్, పందిరి మోహన్, తోకల బుచ్చన్న, దాదె మల్లయ్య, నల్ల రవీంధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల ఉపేంధర్, నాయకులు చిలుకూరి తిరుమల గిరి, ధొనికెని నారాయణ, పొల్సానీ అనీల్‌రావు, లాండేరి కిషన్, మదిరె శ్రీనివాస్, రుస్తుం, తగిలెపల్లి జీవన్, రాజేశ్వర్, నాయిమ్, అభియాదవ్, బూత్ అధ్యక్షులు జెట్టి రాజన్న, సురేష్, నాయకులు నర్సయ్య, మల్లేష్, మహేష్, రాజశేఖర్, రాజేంధర్, శివరాజు, సాయి, కృష్ణ, బిజేపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళ వారం ప్రజా బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరం లో 32 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 12 మం దికి ఆపరేషన్‌లు అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వా హకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# బీమాబాయి, రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిది

### -పూజ్య బంతే అశ్వజిత్

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాతృమూర్తి బీమాబాయి, సతీమణి రమాబాయి అంబేద్కర్ సమాజం కోసం చేసిన త్యాగం వెలకట్టలేనిదని పూజ్య బంతే అశ్వజిత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని త్రిరత్న బుద్ధ విహార్‌లో బీమాబాయి, రామాబాయి జయంతి వేడుకలను సహామాయ ఉపాసికా సంఘ్, ధమ్మ చక్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ముందుగా మిలింద్ నగర్ కాలనీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం త్రిరత్న బుద్ధ విహార్ చేరుకొని సామూహిక బుద్ధ, దమ్మ, సంఘం వందనం స్వీకరించారు. పూజ్య బంతే అశ్వజిత్ ప్రవచనాలను బౌద్ధ ఉపసక్, ఉపసికలు అలకించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మహా మాయ ఉపసిక సంఘం నాయకురాలు మామా బాయి, శిలాబాయి, మాయవతి, ప్రభావతి,



లతాబాయి, ఉషాబాయి, కాంచన, చక్రయూత్ అధ్యక్షులు సునీల్, నాయకులు రాజవర్ధన్, కాంరాజ్, లక్ష్మణ్, సాదు, ఆనంద్ పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలని లంబాడ ఐక్యవేదిక సంఘం నాయకులు అన్నారు. మంగళవారం ఎస్సై సాయన్నకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఒక పాత్రికేయుని పాప పుట్టిన రోజు సందర్భంగా జర్నలిస్టులను, ఎంపీపీ ప్రీతంరెడ్డిని ఆహ్వానించారు. మేరకు జర్నలిస్టులు వెళ్లడం జరిగిందన్నారు. ఎంపీపీ ప్రీతం రెడ్డి కూడా వెళ్లడం జరిగింది. బర్త్‌డే వేడుకలకు వెళ్లిన జర్నలిస్టులను ఎంపీపీ ప్రీతంరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. అలా ఎందుకు తిడుతున్నావు అని జర్నలిస్టులు అడిగితే ఇష్టం వచ్చిన విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ లేఔట్లకుక సంబంధించిన న్యూస్ ఎందుకు రాశావు అని ఇచ్చోడ పాత్రికేయునిపై ఇష్టం వచ్చిన విధంగా కొట్టడం జరిగింది. తోటి పాత్రికేయుని కొడుతున్నారని తెలిసిన మిగితా పత్రికలు ఆపడానికి వెళ్లినందుకు వారిని కూడా అనుచిత వ్యాఖ్యలతో కులం పేరుతో లంబడి వారు గోండ్స్ వారు నా చెప్పులతో సమానమని తిట్టడం జరిగిందన్నారు. ఈవిషయం తెలు సుకున్న ఆదిలాబాద్ జిల్లా లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు జాదవ్ మహేందర్ నేరడిగొండకు వెళ్లి ఎస్సై సాయన్నకు వినతి పత్రం అందజేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జాదవ్ మహేందర్, కోశాధికారి కమల్‌సింగ్, లఖంపూర్ సర్పంచ్ జంగు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడిని ఖండించినటీయూడబ్ల్యూజే

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



ఇచ్చోడ మండల కేంద్రంలో ఓ పాత్రికేయుని ఇంట్లో జరిగిన విందులో సోమవారం రాత్రి ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, హోంగార్డు విజయ్ ఇద్దరు జర్నలిస్టులపై భౌతిక దాడికి దిగడం పట్ల టీయూడబ్ల్యూజే (హెచ్143) తీవ్రంగా ఖండించింది. ఇచ్చోడకు చెందిన ఖమర్ కొత్తూర్ లక్ష్మణ్‌లపై ఉద్దేశపూర్వకంగా కక్షగట్టి భౌతిక దాడికి దిగడంతో వారికి గాయాలయ్యాయి. మంగళవారం బోథ్ నియోజక వర్గానికి చెందిన జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కలిసి ఎంపీపీ ఆగడాల గురించి భౌతిక దాడుల గురించి వివరించారు. వారిపై కేసు నమోదు చేయాలని హోంగార్డును సస్పెండ్ చేయాలని జర్నలిస్టు మిత్రులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ మాట్లాడుతూ వాస్తవ కథనాలు రాస్తున్న జర్నలిస్టులపై రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే జర్నలిస్టులు కూడా ప్రతిదారులకు దిగాల్సి వస్తుందని, తమకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లాలి తప్ప దాడులకు దిగడం సరికాదని హెచ్చరించారు. ప్రీతంరెడ్డి వెంటనే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇచ్చోడ, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాలకు చెందిన ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## శివాజీ జయంతికి ఓయూ జేఏసీ అధ్యక్షుడికి ఆహ్వానం

**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**

బీఎన్ రెడ్డినగర్, అల్మాసగూడ, నందిని హిల్స్‌లో ఈనెల 19న శివాజీ యువసేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న శివాజీ జయంతి ర్యాలీకి తలమడుగు మండలంలోని రుయ్యాడికి గ్రామానికి చెందిన ఓయూ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయకు నిర్వహణ కమిటీ నాయకులు ఆహ్వానం అందించారు. మహారాజ్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ తప్పకుండా ఈకార్యక్రమంలో పాల్గొంటానని దత్తాత్రేయ తెలియజేశారు.

## ఐటీడీఏ ముట్టడిని విజయవంతంచేయండి

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



వాల్మీకి బోయ, కైతి లంబాడాలతో పాటు పదకొండు కులాలలను ఎస్టీలో చేరుస్తామని సీఎం కేసీఆర్ శాసన సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకోని రద్దు చేయాలని ప్రధాన్ సమాజ్ మండల అధ్యక్షులు గెడం భారత్ డిమాండ్ చేశారు. దీని నిరసిస్తూ ఈనెల 20న ఐటీడీఏ కార్యాలయం ముట్టడిని భారీ ఎత్తులో ఆదివాసీ గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా గెడం భారత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి 9ఏండ్లు గడిచినప్పటికీ ఆదివాసులకు సరైన విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక సమస్యలతో ఎదుర్కొంటున్నారన్నారు. ఒక ప్రక్క అసలైన గిరిజన జాతులకు దక్కాల్సిన హక్కులను నకిలీ గిరిజనులు దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకొని రద్దు చేయాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి సోయం రాందాస్, మండల ప్రధాన్ సంఘం ప్రధాన కార్యదర్శి తొడసం సాగర్, సోయం మురహరి, కార్యదర్శి తోట సంఘం నాయకులు, మెస్రం జైరాం, మెస్రం వామన్ పాల్గొన్నారు.

## మండల్ లెవల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28లో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వ ర్యంలో మండల్ లెవల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాలలో మంగళ వారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు మండలంలో ఉన్న వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొ న్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ నెతుల గంగన్న, ఉపాధ్యాయులు వై వినోద్‌రెడ్డి, అజయ్‌కుమార్, రమాకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌స్వామి, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## ఘనంగా క్రీడా సాంస్కృతిక దినోత్సవం

**బేల, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం క్రీడా సాంస్కృతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ వట్టిపల్లి ఇంద్రశేఖర్, అడనేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్‌పవార్, పార్టీ మండల అధ్యక్షులు కల్లెం ప్రమోద్‌రెడ్డి, సర్పంచులు తేజ్‌రావ్, వాడ్కర్, వీపీక్ కోడె మాజీ సర్పంచ్ తేజరావు మస్కే, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

**తాంసి, ప్రభాతవార్త:**

మద్యానికి బానిసై యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తాంసి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని అంబుగామ గ్రామ పంచాయతీ పరిధిలోని వామన్‌నగర్ గ్రామానికి చెందిన మెస్రం సుదర్శన్ నీలాబాయి దంపతుల కుమారుడు మెస్రం శ్రీనివాస్ (23) సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు మంగళవారం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తండ్రి మెస్రం సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్సై కేశవ్ స్వామి తెలిపారు.

## కుల రహిత సమాజం కోసం కృషిచేద్దాం..

### -కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్, ప్రవీణ్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



కుల మతాంతర వివాహాలను ప్రోత్సహిద్దామని, కుల రహిత సమాజం కోసం కృషి చేద్దామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్, ప్రవీణ్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ కార్యాలయంలో ప్రేమికుల రోజు సందర్భంగా కులమతాంతర కులరహిత వివాహాలు చేసుకున్న ఆదర్శ ప్రేమ దంపతులకు ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. విచ్చేసిన ఆదర్శ దంపతులు వారి అభిప్రాయాలను మంచి చెడులను అందరితో పంచుకున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేసిన కేవీపీఎస్‌కి సంఘ సభ్యులకు ఆదర్శ దంపతుల తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేశారు. కులమతాంతర వివాహాలు చేసుకున్న వివాహితులకు ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వమే రుణాలు కలిపిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తాంసి సర్పంచ్ కృష్ణ రత్నప్రకాష్, కేవీపీఎస్ నాయకులు జితేందర్, ప్రవీణ్, దర్శనాల మల్లేష్, గంగన్న, బండారి దత్తాత్రేయ, ఆశన్న, కిరణ్, సచిన్, మంజుల, లలిత, కమిటీ సభ్యులు, ఆదర్శ ప్రేమ జంటలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు అన్యాయం

**-అప్పు చేసిన డబ్బంతా దేనికి ఖర్చు చేశారో చెప్పాలి**
**-సర్పంచుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం**
**-బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

జన్నారం, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో వందల ఏళ్లుగా నివసిస్తున్న గిరిజనేతరులు అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలం అయిందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా॥ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యధికార రెండవ విడతలో భాగంగా 179వ రోజు ఖనాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ, బిసి, మైనారిటీల భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వారు కూడా అడవిని నమ్ముకుని బతుకుతున్నారని పేర్కొన్నారు. బహు జన రాజ్యంలో గిరిజ నేతరులకు గిరిజ నులతో సమాన హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కార్పోరేషన్ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. లక్షలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరికి లోన్లు ఇవ్వకుండా, ఓట్ల కోసం దళిత బంధు వంటి పథకాలు పెట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల పాలనలో 5 లక్షల కోట్ల అప్పు చేసిందని, కానీ ఆ అప్పుతో ప్రజల బతుకులు మాత్రం మార్పడం లేదన్నారు. ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగు పడలేదన్నారు. ఈ లక్షల కోట్లు దేనికోసం ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కట్టిన కొన్ని ప్రాజెక్టులన్నీ ఆంధ్రులకు అప్పజెప్పారన్నారు. ఏసిడి పేరుతో అధికంగా విద్యుత్ చార్జీలు వసూలు చేయడాన్ని ఖండించారు.. 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో గత 25 ఏళ్ళుగా కరెంటు లేకుండా ప్రజలు బతుకుతున్నారని, ప్రభుత్వం టైగర్ రిజర్వ్ పేరుతో ఊర్లను ఖాళీ చేయాలని చూస్తుంద న్నారు. ఇళ్లు, భూమి ఇస్తామని సంత కాలు తీసుకోని ఆది వాసు లను మోసం చేస్తుంటే స్థానిక మెమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఒక్కటి ఇవ్వలేదని విమ ర్శించారు. పేదలకు న్యాయం జరగాలంటే పేద వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కూర్చో వాలన్నారు. అందుకు ప్రజలంతా బిఎస్పి పార్టీని ఆదరించి ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. యాత్రలో భాగంగా దంతన్ పల్లి, రాంపూర్, ఉడుంపూర్, మురిమడుగు, మందపల్లి, కామన్ పల్లి, జన్నారం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, జిల్లా అధ్యక్షులు రాజేందర్, నిర్మల్ జిల్లా నాయకులు జగన్, ఖనాపూర్ అసెంబ్లీ నాయకులు బన్సీలాల్ రాథోడ్, రాజేష్, మహిళా నాయకురాలు లక్ష్మీ హారతి, మండల నాయకులు రమేష్ నాయక్, బాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

హాజీపూర్, ప్రభాతవార్త




జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గుడిపేట, ముల్కల్ల, రాపల్లి గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి పరిశీలించారు. గుడిపేట గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన అమృత సరోవర్లో చెరువు పూడికతీత పనులను పరిశీలించి పని స్థలంలో ఉపాధి కూలీలతో పనులు జరుగుతున్న తీరు, కూలీ ధరలు, కొలతలపై వివరాలు తెలుసుకున్నారు. అధికారలతో మాట్లాడుతూ ఉపాధి హామీలో నిర్వహిస్తున్న పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయడంతో పాటు సకాలంలో కూలీ డబ్బులు అందించాలని, వేసవి కాలం సమీపిస్తున్నందున పని స్థలాలలో త్రాగునీరు, నీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ముల్కల్ల గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న భూమి అభివృద్ది పనులను పరిశీలించిన అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల పెరుగుదల, సంరక్షణ పై నిర్వహకులతో మాట్లాడతూ నర్సరీలోని ప్రతి మొక్కను సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, తెలంగాణకు హరితహారం నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పల్లెప్రకృతి వనాన్ని సందర్శించి మొక్కలను సకాలంలో నీటిని అందించాలని, చనిపోయిన మొక్కలను తొలగించి నూతన మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారులు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ సాగులో రైతులకు అవసరమైన వెళకువలను అందించాలని తెలిపారు. అనంతరం రాపల్లి గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావలని, క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం చేపట్టిన తెలంగాన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లక్ష్యాలను సాధించే దిశా కృషి చేయాలని తెలిపారు. అనందరం పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం, ఐకెపి ద్వారా చేపట్టిన పొలాలకు ఎరువులు చల్లే డ్రై డ్రోన్ కెమెరా పనితీరును పరిశీలించి ఐకెపి నిధులతో ఏర్పాటు చేసిన బేకరి షాపు, ఎంబ్రాయిడరీ వర్క్ షాప్‌ను సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులకు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బిజెషాద్రి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ హై, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత, ఎంపీటీసీలు, సర్పంచులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ వ్రతం

**- హాజరైన మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ ముదిరాజ్ సంఘం శివపంత ఆధ్వర్యంలో మంగళవారం రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మున్సిపల్ చైర్మెన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మెన్ సత్యనారాయన స్వామి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బంగల్‌పేట్ కౌన్సిలర్ బిట్లింగు నవీన్, రామ్‌రావుబాగ్ కౌన్సిలర్ ఆడుముల్ల రమాదేవి పద్మాకర్, కోఆప్షన్ మెంబర్ చిలుక గోవర్ధన్, మహాలక్ష్మి ఆలయ కమిటి చైర్మెన్ కొడుకల గంగాధర్, శివపంత ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్దగొండ విజయ్, ఎస్సీసెల్ అధ్యక్షులు రాఘవేంధర్, దేవరకోట ఆలయ డైరెక్టర్ పోతన్న, ముదిరాజ్ సంఘ సభ్యులు సుంకరి ఆనంద్, సొప్పరి ఆనంద్, వెంకటి,



నర్సయ్య, మందుల భీమేష్, రమణ, పోశెట్టి, నరేష్, రాజు, భూమేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు సర్పంచ్లకు ఎస్ఎంసీ చైర్మన్లకు అంగన్వాడీ టీచర్లకు పాఠశాల అభివృద్ధిపై విద్యార్థుల బాగోగులపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ మంచి కార్యక్రమం చేయడం అభినందనీయమని,బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించే మీ ఉద్దేశం మంచిదన్నారు. మండల విద్యాధికారి నారాయణ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ కమిటీని బలోపేతం చేయడానికి పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పిల్లల స్నేహపూర్వక పాఠశాలలో మార్పాలని సూచించారు. మీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కావాల్సిన అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంఈఓ నారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, రామ్, ఎంఐఎస్ త్రివేణి, విక్టోరియల్ ఆఫీసర్ నారాయణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంఎస్ మహేందర్, మండల కోఆర్డినేటర్ సుర్జక్‌పర్వ యాదవ్, వాలంటీర్స్ నవీన్ పాల్గొన్నారు.

## పుల్వామా వీర జవాన్లకు నివాళులు

ముధోల్, ప్రభాతవార్త :



పుల్వామా దాడిలో మరణించిన భారతీయ సైనికులకు బాసరలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారం సాయంత్రం బాసర మండల కేంద్రం లోని శివాజీ చౌక్ వద్ద దివంగత సైనికుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి నివాలులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డి.లక్ష్మణ్‌రావు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ, మాజీ ఉప సర్పంచ్ శేఖ్ సలాం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు శహనవాజ్, నాయకులు ఖలీల్, ఫసీయొద్దిన్, ఆకుల బాలాజీ, ఇబ్రహీం, ఫజ్లు, కద్రి అశోక్, ఆటో యూనియన్ సభ్యులు, రైల్వే స్టేషన్ వ్యాసపురి హోటల్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్యులు పనితీరు గురించి అడిగి తెలుసుకొని హాజరు పట్టికను పరిశీలించారు. అలాగే నర్సులతో మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందిని హాస్పిటల్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు మందులు నిల్వ ఉంచుకోవలని సూచించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ

**- దిలావర్‌పూర్ ఎల్లమ్మ ఆలయ నూతన నిర్మానానికి శంకుస్థాపన చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



నిర్మల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా పున: నిర్మించనున్న ఎల్లమ్మతల్లి ఆలయా నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన భీమన్న ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి అత్యధికంగా నిధులు మంజూరు చేస్తూ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దిలావర్‌పూర్ గ్రామంలో 1 కోటి 50 లక్షలతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 50 లక్షలతో రేణుకా ఎల్లమ్మ దేవాలయం, 20 లక్షలతో కోనేరు నిర్మాణం, ఏక్‌నాథ్ ఆలయానికి 50 లక్షలు, పోచమ్మ ఆలయానికి షెడ్‌కు 16 లక్షల 50వేలు, భీమన్న ఆలయానికి 10 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందని తెలిపారు. అంతకు ముందు మంత్రి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో శక్తికేంద్ర ఇంచార్జి మండల నాయకుల సమావేశం

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ నందు భారతీయ జనతాపార్టీ మండల శక్తి కేంద్ర ఇంచార్జీలు మండల నాయకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది అంజు కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ అధికారమే లక్షనయంగా శక్తి కేంద్రాలలో కార్నర్ మీటింగ్ ఏర్పాటుచేయాలని, ఇట్టి కార్నర్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని శక్తికేంద్ర ఇంచార్జిలకు దిశా నిర్దేశంచేయడం జరిగిందన్నారు. ఈ శక్తికేంద్ర కార్నర్ మీటింగ్‌లు ఈనెల 25వ తేది వరకు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు బూత్‌స్థాయి కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బిజెపి మండల అధ్యక్షులు కరిపె విలాస్, బిజెవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, ఉపాధ్యక్షులు శేఖర్‌గౌడ్, మేకల నవీన్ యాదవ్, నాయకులు తిరుమల చారి, ఉమేష్ రాథోడ్, గద్దర్, జాదవ్ వినోద్, నర్స య్య, ముత్యంరెడ్డి, అంబాజీ తదితరులు ఉన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను సద్వినియోగం చేసుకోండి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె, బావా పూర్(కె), కొత్తపేట్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమం సీఎస్‌సి సెంటర్ నిర్వాహకులు ఆసం భీమేష్ చేపట్టారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఒక కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా వర్తిస్తుందని ఆసం భీమేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ స్కీమ్ అయిన ఆయుష్మాన్ భారత్‌లో విలీనం అయిందని, తెల్లరేషన్ కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈకెవైసి చేసుకోవాలని, ఈకెవైసి పూర్తి చేసుకున్నవారు మాత్రమే ఈ పథకానికి అర్హులని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు ఇది ఒక మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు ఎ.ప్రవీణ్, ఎన్.వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు. ఇతర సమాచారం కొరకు 8331807557, 8008500371 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

## బాగులవాడలో బీజేపీ కార్నర్ మీటింగ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని బాగులవాడ హనుమాన్ చౌరస్తాలో మంగళవారం రోజు బీజేపీ నాయకులు కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తికేంద్ర సభలో బీజేపీ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి సిఎం కేసీఆర్ భయపడిపోతున్నారని, ఈ రాష్ట్రంలో బీజేపీని సింగిల్‌గా ఎదుర్కోలేమని తెలిసి కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఎంఐఎంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సింగిల్‌గా సింహంలాగా వచ్చి తెలంగాణ ప్రజల మనస్సు దోచుకుని అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్రం నుంచి అనేక నిధులు వస్తుంటే, సీఎం కేసీఆర్ మాత్రం పైసా ఇవ్వలేదని బద్నామ్ చేస్తున్నారని, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం అందించే నిధులు సీఎం కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని, ఈ నిధులు ప్రజలకు చేరాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. 80 శాతం ఉన్న హిందువులు ఓటు బ్యాంకుగా మారి ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, శక్తి కేంద్రం ఇంచార్జి అల్లం భాస్కర్, అరుణ్‌సాయిరాం, నాయకులు అయ్యన్నగారి రాజేంధర్, దోమకొండ రాజేంధర్, రావుల రాము వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇంటి సామాగ్రి దగ్ధం

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రం లోని జెండగల్లి కాలనీ లో నివాస ముంటున్న కొప్లె మోహన్ ఇంటిలో మంగళ వారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో ఉన్న సామాన్లన్నీ పూర్తిగా కాలిపోయాయి. ఇంటి లోని ఫ్రిజ్, కూలర్, బీరువా, ఏయిర్ కండీషన్, ఇంటిలోని దుస్తులు తదితర వస్తువులు మొత్తం అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో సుమారు లక్ష రూపాయల మేర ఆస్థినష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నిర్మల్ వార్త



## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో వాలీబాల్ పోటీలు మంగళవారం గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలని, చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రీడల పట్ల సమయ స్ఫూర్తి పెంపొందుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి బీమ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు హీరా సింఘ్, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, సర్పంచ్ గంగారాం, ఎంపీటీసీ కృష్ణ, పటేల్ బీమ్‌రావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు ధర్మపురి రాఘువులు, బీజేవైఎం మండల అధ్యక్షులు బక్రె లక్ష్మణ్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, ముఖ్య నాయకులు సాబ్లే సంతోష్, ప్రభాకర్, లక్ష్మణ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని 5వ వార్డులోని బస్టాండ్ ఏరియాలో నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీ పనులను స్తానిక వార్డు కౌన్సిలర్‌తో కలిసి పనులను ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ వార్డులో ఉన్నటువంటి మురికి కాలువ లోతు తక్కువ ఉండడంతో మురికి నీరు ఇళ్ళలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, 5వ వార్డులో ప్రధాన మురికి కాలువ కావడంతో పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, స్థానిక కౌన్సిలర్ పరిమి లత సురేష్, కౌన్సిలర్ కుర్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి ఎమ్మెల్యే విరాళం

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలం నడింపల్లి గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి 3 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఆలయ కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటి సభ్యులు, నడింపల్లి గ్రామ యువత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీ వసతి గృహాల ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ సంగీతసత్యనారాయణ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 20నాటికి సుల్తానాబాద్ మండలంలో చేపట్టిన ఎస్సీ బాలుర వసతి గృహం ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.సంగీతసత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లాలో ఉన్న 9షెడ్యూల్ కులాల వసతి గృహాల ఆధునికరణ కోసం ప్రభుత్వం ప్రతి హాస్టల్‌కు 5లక్షల చొప్పున గతంలో 45లక్షలు మంజూరు చేసిందని, దానిలో నుంచి ఇప్పటివరకు 6షెడ్యూల్ కులాల వసతి గృహాల పనులు పూర్తి చేయడం జరిగిందని అధికారులు వివరించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న 3షెడ్యూల్ కులాల ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హాస్టల్స్‌లో త్రాగునీటి సరఫరా పారిశుధ్యం అవసరమైన విద్యుత్ మరమ్మత్తులు వంటి సదుపాయాలు కల్పిస్తూ పోస్ట్ మెట్రిక్ వసతి గృహంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.యాకన్న, ఎంపీడీవో శశికళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి


## - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యలయంలో 21,21 తేదిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ కరపత్రాలను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు సమీస్తున్న నేపథ్యంలో విద్యార్థులు భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షలు సిద్దాం చేసేందుకు ప్రముఖ విద్యావేత్తలు ద్వారా రుపొందించిన టాలెంట్ టెస్ట్ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం అభినదనీయం అన్నారు.ప్రతిభ పరీక్షను విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్లారపు ప్రశాంత్, రాకేష్, నర్సింహులు, అదిత్య, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా ఎగిసిన మంటలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గోదావరిఖని విఠల్‌నగర్ సింగరేణి పార్క్ సమీపంలో మంగళవారం రాత్రి సమయంలో భారీగా మంటలు చెలరేగాయి. ఎక్కడి నుంచి మొదలయ్యాయో గానీ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పక్కన ఉన్న ఇండ్ల వారు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యి అగ్నిమాపక యంత్రంతో అక్కడి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. అందరూ భయాన్ని గురై మంటలు అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ సంఘటనలో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగలేదు.



# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట జడ్పిటిసి, ఎంపిపిలు





**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్ మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ఎంపిపి మమతా ప్రసాద్, డిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, పొనగంటి మల్లయ్య, రాబ్స్ జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి తిరుపతి రావు, సర్పంచులు సమ్మారావు, ఆగయ్య, రాజ్ కుమార్, కల్పన తిరుపతి రెడ్డి, వంశీధర్ రావు, అన్నపూర్ణ, రామరాజు, వసంత, రామస్వామి, ఎంపిటిసి సభ్యులు తోట కవిత, లక్ష్మణ్, మర్రి మల్లేశం, రాజు రావు, పాక్స్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, మైన మహేందర్ తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్సీకి షిర్డీ సాయిబాబా ప్రసాదం అందజేసిన ఎస్సి కార్పొరేషన్ చైర్మన్....:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియామకం అయిన సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కలిసి షిర్డీ సాయిబాబా ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి, నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఏర్పాట్లు పరిశీలించిన

# మంత్రులు ఈశ్వర్, కమలాకర్



**మల్యాల, ప్రభాత వార్త:** సిఎం బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంకు వస్తున్నందున ఇక్కడ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్‌లు పరిశీలించారు. జెఎన్‌టియు నుండి కొండగట్టు ఆలయ పరిసరాల వరకు ఏర్పాట్లను వారు పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఎమ్మెల్సీ ఏనుగందుల రమణ, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, జిల్లా ఎస్పి భాస్కర్, జడ్పి చైర్మన్ వసంత, జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, ఆలయ ఈవో వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను

# పరిశీలించి కలెక్టర్, ఎస్పీ



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవాలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతరకు విచ్చేయు భక్తుల కోసం కల్పిస్తున్న సౌకర్యాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్ మంగళవారం పరిశీలించారు. వారివెంట అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, డిపివో రవీందర్, డీఎస్పీ నాగేంద్రచారి, ఆలయ ఈఈ రాజేష్ ఉన్నారు.

# 20 మందికి

## కారుణ్య ఉద్యోగ ఉత్తర్వులు అందజేసిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో 20 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు యాజమాన్యం నుంచి జారీ కాగా, మంగళవారం జిఎం కల్వల నారాయణ చేతుల మీదుగా జిఎం కార్యాలయ ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 మందిలో ఒకరికి డెత్ కేస్ కింద, మరో 19 మందికి మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, ఇందులో నలుగురు మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఏఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ మల్లీశ్వరీ తదితరులున్నారు.

